# తీన్మార్

teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 78 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 23 ఆగస్టు 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.


## డిసెంబర్ లో సిబ్బంది లేకుండా తొలి అంతరిక్ష ప్రయాణం







## ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లుకు

# రాష్ట్రపతి ఆమోదం



### ఈ మేరకు రాష్ట్రపతి భవనం నుంచి ఉత్తర్వులు జారీ

### చట్టంగా అవతరించిన ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లు

దేశవ్యాప్తంగా విచ్చల విడిగా రెచ్చిపోతున్న బెట్టింగ్ మాఫియాను అంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లు 2025 తీసుకొచ్చింది. ఈ బిల్లును లోక్ సభలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రవేశ పెట్టగా ఎటువంటి చర్చలు లేకుండానే ఈ బిల్లును పార్లమెంట్ ఆమోదించింది.

## తెలంగాణలో నిలిచిపోనున్న ఆరోగ్యశ్రీ సేవలు

### బకాయిలు విడుదల చేయాలని ఆసుపత్రుల డిమాండ్

- ఆగస్టు 31 నుంచి సేవలు నిలిపివేస్తున్నట్లు తన్వా ప్రకటన
- బిల్లులు చెల్లింపులు లేకపోవడంపై ఆసుపత్రుల అసంతృప్తి
- జర్నలిస్ట్, ఉద్యోగుల పథకాల సేవలు కూడా నిలిపివేత
- సీఎం, ఆరోగ్య మంత్రితో సమావేశం కోరిన అసోసియేషన్

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 31 అర్ధరాత్రి నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిపివేస్తామని తెలంగాణ ఆరోగ్య శ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించింది. రూ.1400 కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేసింది. క్రమం తప్పకుండా చెల్లింపులు

మిగతా 2 లో

## జర్నలిస్టులకు రైల్వే పాసుల పునరుద్ధరణపై కేంద్రం చర్యలు

- లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం
- రైల్వే ప్రయాణాలపై రూ.60,466 కోట్ల రాయితీ : కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్
- జర్నలిస్టుల డిమాండ్ న్యాయసమ్మతమైంది ఎంపీ పుట్టా మహేష్ కుమార్




తెలంగాణ బ్యూరో, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): కోవిడ్ సమయంలో నిలిపివేసిన జర్నలిస్ట్ పాసుల పునరుద్ధరణకు కేంద్రం చర్యలు తీసుకుంటుందని రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల

మిగతా 2 లో



## గోదావరి - కావేరీ నదుల అనుసంధానంపై కీలక భేటీ

వర్చువల్‌గా హాజరైన 8 రాష్ట్రాల అధికారులు

.. వివరాలు 2లో

## ఏపీ సీఎంకు ఎమ్మెల్సీ కవిత రిక్వెస్ట్

### తిరుపతి హథీరాం బావాజీ మఠం కూల్చివేత విరమించుకోవాలి : ఎక్స్ వేదికగా కవిత



తెలంగాణ బ్యూరో, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): తిరుమలలో హథీరాం బావాజీ మఠం కూల్చివేతకు అధికారులు రెడీ అవుతున్నారు. పురాతన నిర్మాణం కావడంతో కూల్చివేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కూల్చివేత పనులకు టెండర్లు కూడా పూర్తి అయ్యాయి. అయితే ఈ మఠాన్ని కూల్చివేయవద్దని

మిగతా 2 లో



## కేసీఆర్‌తో హరీశ్ రావు భేటీ

### కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించినట్లు సమాచారం

హైదరాబాద్, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై స్టే ఇవ్వలేమంటూ హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో హరీశ్ రావు భేటీ అయ్యారు. శుక్రవారం హరీశ్ రావు ఎర్రవల్లి ఫామ్ హౌస్ కు వెళ్లారు. అక్కడ కేసీఆర్ తో హరీశ్ రావు

మిగతా 2 లో

## కేసీఆర్ పాలనలో యూరియా కొరత రాలేదు

### ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లే ఈ దుస్థితి

### ప్రభుత్వ పాలనపై కేటీఆర్, హరీష్ రావులు ఫైర్




హైదరాబాద్, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్

మిగతా 2 లో




## ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకులను వాడొద్దు

- మట్టి గణపతులనే పూజించాలి
- హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ పిలుపు

.. వివరాలు 2లో



## ఈనెల 25న మరోసారి తెలంగాణ కేబినెట్ సమావేశం

- కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు సన్నాహాలు
- ఈ సమావేశంలో తేదీ ఖరారు చేయనున్నట్టు సమాచారం

.. వివరాలు 2లో




## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అరెస్ట్

### స్టేషన్‌కు తరలించిన మొయినాబాద్ పోలీసులు

### సచివాలయం ముట్టడికి పిలుపు నేపథ్యంలో ఘటన



## విద్యుత్ స్తంభాలపై కేబుళ్ల విషయంలో హైకోర్ట్ సీరియస్

- లైసెన్స్ ఉన్న కేబుళ్లు తప్ప మరే కేబుల్స్ ఉండద్దంటూ ఆదేశాలు
- ఎయిర్ టెల్ పిటిషన్ పై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ

హైదరాబాద్, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): లైసెన్స్ కలిగి ఉన్న కేబుళ్లు తప్ప విద్యుత్ స్తంభాలకు మరే కేబుళ్లు ఉంచవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. జీహెచ్ఎంసీలో కేబుళ్ల తొలగింపుపై ఎయిర్ టెల్ పిటిషన్ పై శుక్రవారం

మిగతా 5 లో

## రాజకీయాలకు అతీతంగా మేడారం జాతర నిర్వహిస్తాం

- మేడారంలో సమ్మక్క-సారలమ్మ స్మృతి వనం ఏర్పాటు
- రాష్ట్ర మంత్రి సీతక్క వెల్లడి



ములుగు, ఆగష్టు 22 (తీన్మార్ న్యూస్): రాజకీయాలకు అతీతంగా మేడారం జాతర నిర్వహిస్తామని తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పేర్కొన్నారు. మేడారం జాతరను మరింత ఆకర్షణీయంగా, గిరిజన సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సమ్మక్క- సారలమ్మ స్మృతి

మిగతా 2 లో

# ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

**ఈ మేరకు రాష్ట్రపతి భవనం నుంచి ఉత్తర్వులు జారీ**

**చట్టంగా అవతరించిన ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లు**




న్యూ ఢిల్లీ, ఆగష్టు 22 (తీన్మార్ న్యూస్): దేశవ్యాప్తంగా విచ్చల విడిగా రెచ్చిపోతున్న బెట్టింగ్ మాఫియాను అంతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లు 2025 తీసుకొచ్చింది. ఈ బిల్లును లోక్ సభలో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రవేశ పెట్టగా ఎటువంటి చర్చలు లేకుండానే ఈ బిల్లును పార్లమెంట్ ఆమోదించింది. అనంతరం ఈ బిల్లు రాష్ట్రపతి వద్దకు వెళ్లింది. తాజాగా శుక్రవారం సాయంత్రం రాష్ట్ర పతి ముర్ము ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లు 2025 కు ఆమోదం తెలిపారు. ఈ మేరకు రాష్ట్రపతి భవనం నుంచి అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ బిల్లు చట్టంగా అవతరించింది. ఈ కొత్త చట్టం డబ్బులను బెట్టింగ్ పెట్టి ఆడే ఆన్లైన్ గేమింగ్ లపై నిషేధం విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకునే విధంగా రూపొందించారు. అలాగే ఈ-స్పోర్ట్స్, ఎడ్యుకేషనల్ గేమ్స్, సోషల్ గేమ్స్ వంటి డబ్బు లేని గేమ్స్‌ను ప్రోత్సహించడం, వీటి ద్వారా నైపుణ్య అభివృద్ధి, విద్య, సాంస్కృతిక విలువలు, సామాజిక సంబంధాలను పెంపొందించడం. మనీ లాండరింగ్, ఆర్థిక అక్రమాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ బిల్ తీసుకొచ్చారు.

## ఈనెల 25న మరోసారి తెలంగాణ కేబినెట్ సమావేశం

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 22 (తీన్మార్ న్యూస్): ఈనెల 25న మరోసారి తెలంగాణ కేబినెట్ సమావేశం జరగనుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈనెల 25న సచివాలయంలో కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ భేటీలో ముఖ్యంగా అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదిక ప్రవేశపెట్టే తేదీలను ఖరారు చేయనున్నట్టు సమాచారం. కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టు తెలుస్తోంది. అయితే మరికొద్ది రోజుల్లో వినాయక ఉత్సవాలు మొదలవబోతుండగా ఉత్సవాల అనంతరమే అసెంబ్లీ సమావేశం ఉంటుందని కూడా వినిపిస్తోంది. అలాగే స్థానిక ఎన్నికలపై చర్చించనున్నట్టు సమాచారం. నేడు జరిగే పీఏసీ సమావేశంలో తీసుకునే నిర్ణయాన్ని బట్టి స్థానిక ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనుందని సమాచారం.

## ఏపీ సీఎంకు ఎమ్మెల్సీ కవిత రిక్వెస్ట్

మొదటి పేజీ తరువాయి

డిమాండ్‌లు వస్తున్నాయి. మరోవైపు ఈ భవనాన్ని కూల్చివేస్తే తమ బతుకుదెరువు పోతోందని అక్కడి వ్యాపారులు ఆందోళన చేస్తున్నారు. ఈ అంశంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత స్పందించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఏపీ సీఎంకు కీలక రిక్వెస్ట్ చేశారు. తిరుపతి హథీరాం బావాజీ మఠం కూల్చివేత ప్రయత్నాలు విరమించుకోవాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ కవిత విజ్ఞప్తి చేశారు. హాథీరాం బావాజీ మఠం భవనం కూల్చివేతకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హాథిరామ్ బావాజీని ఆరాధించే బంజారాల మనోభావాలను దెబ్బతీస్తోందని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భక్తుల మనోభావాలను పరిగణలోకి తీసుకొని హాథీరాం బావాజీ మఠం కూల్చివేత నిర్ణయం వెనక్కి తీసుకునేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో ఏపీ సీఎంకు టీటీడీ దేవస్థానానికి ట్యాగ్ చేశారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అరెస్ట్

హైదరాబాద్, ఆగష్టు 22 (తీన్మార్ న్యూస్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం లేదని రాష్ట్ర సచివాలయం ముట్టడికి బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో చేవెళ్లలో ఇంటి ఇంటికి బీజేపీ కార్యక్రమాన్ని ముగించుకొని నగరానికి వెళ్తుండగా మార్గమధ్యంలోని హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై మొయినాబాద్ పోలీసులు మండల పరిధిలో అరెస్టు చేశారు.

## సినీ కార్మికుల సమ్మెకు శుభం కార్డ్

**నిర్మాతలు, కార్మిక సంఘాల మధ్య కుదిరిన రాజీ**

**తిరిగి ప్రారంభం కానున్న షూటింగ్స్**



హైదరాబాద్, ఆగష్టు 22 (తీన్మార్ న్యూస్): 18 రోజుల సినీ కార్మికుల సమ్మెకు ఎట్టకేలకు శుభం కార్డు పడింది. వేతనాలతో పాటు ఇతర అంశాలపై నిర్మాతలు, కార్మిక సంఘాల మధ్య రాజీ కుదరడంతో శుక్రవారం నుంచి షూటింగ్స్ మళ్లీ ప్రారంభం కానున్నాయి. కార్మిక సంఘాలు 30 శాతం వేతనాల పెంపు కోరుతూ 18 రోజులుగా సమ్మె చేస్తున్న విషయం విదితమే. కొన్ని రోజులుగా సమస్య కొలిక్కి రాకపోవడంతో సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో గురువారం కార్మికశాఖ అదనపు కమిషనర్ గంగాధర్, %ఖీణజ% చైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో కార్మిక సంఘాలు, నిర్మాతలు, చలన చిత్ర వాణిజ్య మండలికి మధ్య సుదీర్ఘంగా చర్చలు ఫలించాయి. ఈ నేపథ్యంలోనే సినీ కార్మికులు సమ్మెను విరమించంలో కీలకం వ్యవహరించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు చెబుతూ మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఎంతో జటిలమైన ఇండస్ట్రీ సమస్యను చాలా సామరస్యపూర్వకంగా ఇటు నిర్మాతలకు, అటు కార్మికులకు సమన్యాయం జరిగే విధంగా పరిష్కరించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకొంటున్నా. తెలుగు చిత్రసీమ అభివృద్ధికి సీఎం గారు తీసుకొంటున్న చర్యలు అభినందనీయం. హైదరాబాద్‌ను దేశానికే కాదు, ప్రపంచ చలనచిత్ర రంగానికే ఓ హబ్‌గా మార్చాలన్న ఆయన ఆలోచనలు, అందుకు చేస్తున్న కృషి హర్షించదగినవి. తెలుగు చిత్రసీమ ఇలానే కలిసి మెలిసి ముందుకు సాగాలని, ప్రభుత్వం కూడా అన్ని రకాలుగా అండదండలు అందిస్తుందని మనస్ఫూర్తిగా కోరుకొంటున్నా అంటూ మెగాస్టార్ ట్వీట్ చేశారు. కాగా, సినీ కార్మికులు 30 శాతం వేతనాలను పెంచాలని కార్మికులు డిమాండ్ చేయగా, రోజుకి రూ.2 వేల లోపు వేతనాలు పొందుతున్న వారికి మూడేళ్లలో దశలవారీగా 22.5 శాతం, రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు వేతనాలు పొందుతున్న కార్మికులకి 17.5 శాతం పెంచేందుకు నిర్మాతల మండలి అంగీకరించింది. ప్రొడ్యూసర్లు కోరుకుంటున్న వర్కింగ్ కండిషన్ల విషయంలోనూ ఇరువర్గాల మధ్య రాజీ కుదిరింది.

## తెలంగాణలో నిలిచిపోనున్న ఆరోగ్యశ్రీ సేవలు

మొదటి పేజీ తరువాయి

చేసేందుకు కమిటీని ఏర్పాటు చేస్తామన్న హామీని ప్రభుత్వం నెరవేర్చలేదని గుర్తు చేసింది. జర్నలిస్ట్, ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ సేవలను నిలిపివేస్తామని పేర్కొంది.

తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (TANHA) రాష్ట్ర ప్రభుత్వ ఆరోగ్యశ్రీ ఆరోగ్య పథకం కింద తమ సేవలను ఆగస్టు 31, 2025 అర్ధరాత్రి నుండి బకాయిల చెల్లింపుతో సహా ఎనిమిది సమస్యలను పేర్కొంటూ నిలిపివేస్తున్నట్లు తెలిపింది. వారు గతంలో జనవరిలో సేవలను బహిష్కరించారు, కానీ ఆరోగ్య మంత్రి సి. దామోదర్ రాజ నర్సింహతో సమావేశం తర్వాత 10 రోజుల పాటు సాగిన సమ్మెను విరమించుకున్నారు. ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్, ఆసుపత్రుల మధ్య అవగాహన ఒప్పందాన్ని తిరిగి రూపొందించడం, ప్యాకేజీల సవరణ, సాధారణ చెల్లింపులు, పరిష్కార యంత్రాంగం ఏర్పాటు, ఆందోళన మరియు పరిశీలన లేకుండా ఏకపక్షంగా సర్క్యులర్‌లను జారీ చేయడం, ఆరోగ్యశ్రీ మరియు ఉద్యోగి/జర్నలిస్టుల ఆరోగ్య పథకం మధ్య విభజన, ఆసుపత్రికి ప్రాధాన్యత చెల్లింపు ప్రక్రియ మరియు వాటి మొత్తాలను రద్దు చేయడం లేదా తగ్గించడం వంటి కీలక సమస్యలను తాము ప్రాతినిధ్యం వహిస్తున్నామని %ఊాచీనాూ% అధ్యక్షుడు వద్దిరాజు రాకేష్ అన్నారు. అయితే, సమస్యలు పరిష్కారం కాకుండానే ఉన్నాయి. వ్యక్తిగత ప్రాతినిధ్యాన్ని అందించడానికి వీలైనంత త్వరగా ఆరోగ్య మంత్రి మరియు ముఖ్యమంత్రితో సమావేశం కావాలని అసోసియేషన్ ట్రస్ట్ సీఈఓ ని అభ్యర్థించింది.

## కేసీఆర్‌తో హరీశ్ రావు భేటీ

మొదటి పేజీ తరువాయి



సమావేశమయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై హైకోర్టు విచారణ నేపథ్యంలో ఈ తదుపరి చర్యలపై చర్చిస్తున్నట్లు సమాచారం. కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలంటూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం నివేదికపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. కౌంటర్ దాఖలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి 3 వారాల గడువు ఇచ్చింది. అనంతరం తదుపరి విచారణను 4 వారాలకు వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో కేసీఆర్, హరీశ్ రావు భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది.

### రిపోర్టు బయటకొస్తే నష్టమేంటి?

కాళేశ్వరం కమిషన్ నివేదిక విషయంలో కేసీఆర్, హరీశ్ రావు చేస్తున్న ఆరోపణలు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాశం అవుతున్నాయి. ఈ రిపోర్టును కేసీఆర్ ఎందుకు రద్దుచేయాలని కోరుతున్నారనే అంశం ఆసక్తి రేపుతోంది. జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదిక బయటకు వస్తే నిజంగానే కేసీఆర్ కు నష్టం వాటిల్లబోతున్నదా అనేదానిపై రకరకాల వాదనలు వినిపిస్తున్నాయి. ఈ రిపోర్టును అడ్డు పెట్టుకుని తమ ఇమేజ్ ను డ్యామేజ్ చేయడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. అయితే నివేదికను రద్దు చేయాలని కేసీఆర్ చేస్తున్న వాదన సరికాదని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. తనపై వచ్చిన ఆరోపణలను లీగల్ గా తప్పు అని నిరూపించాల్సింది పోయి ఇలా నివేదికను అడ్డుకోవాలనుకోవడం సరికాదని అంటున్నారు. మధ్యలోనే ఎస్కేప్ అవ్వాలని చూస్తే రాజకీయంగా క్రెడిబులిటీ దెబ్బతినే అవకాశం ఉందని ఇది అంతిమంగా ప్రత్యర్థులకే ఆయుధంగా మారుతుందని సూచన చేస్తున్నారు.


## కేసీఆర్ పాలనలో యూరియా కొరత రాలేదు

మొదటి పేజీ తరువాయి




అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైంది. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో ప్రజలకు ఇప్పుడు అర్థమైంది. చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థమైంది. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారు. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడింది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు. ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారు కూడా.

## ఈ నెల 30న బీఎస్సీ నర్సింగ్ అభ్యర్థులకు కౌన్సెలింగ్



హైదరాబాద్, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): నిమ్స్ వైద్య కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ అభ్యర్థులకు ఈ నెల 30 కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు డీన్ లీజారాజశేఖర్ ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో నిమ్స్ ఔట్‌పేషెంట్ బ్లాక్‌లోని లెర్నింగ్ సెంటర్‌లో ఉదయం 10 గంటల వరకు హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు www.nims.edu.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

## జర్నలిస్టులకు రైల్వే పాసుల పునరుద్ధరణపై కేంద్రం చర్యలు

మొదటి పేజీ తరువాయి

సందర్భంగా జర్నలిస్టులకు రైల్వే పాసుల సౌకర్యం పునరుద్ధరించాలనే అంశంపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. భారతీయ రైల్వేలు సమాజంలోని అన్ని వర్గాలకు సరసమైన సేవలను అందించడానికి కృషి చేస్తుందని, 2023-24 సంవత్సరంలో ప్రయాణికుల టిక్కెట్లపై రూ. 60,466 కోట్ల రాయితీ అందించామని, రైల్వేలో ప్రయాణించే ప్రతి ఒక్కరికీ సగటున 45 శాతం రాయితీకి సమానం అని, రూ.100 ఖర్చవుతున్న సేవను కేవలం రూ.55కే ప్రయాణికులకు అందిస్తున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. ఈ రాయితీతో పాటు, 4 వర్గాల దివ్యాంగులకు, 11 వర్గాల రోగులకు, 8 వర్గాల విద్యార్థులకు ప్రత్యేక రాయితీలు కొనసాగుతున్నాయని, జర్నలిస్టుల రైల్వే పాస్ సౌకర్యం నిలిపివేతపై పలు సంఘాలు, వ్యక్తుల నుంచి ప్రతిపాదనలు, విజ్ఞప్తులు రైల్వేలకు చేరుతున్నాయని, ఫిర్యాదులు, సూచనలను పరిశీలించి సాధ్యమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి బదులిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కోవిడ్-19 మహమ్మారి సమయంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు రైల్వే పాస్ సౌకర్యం పునరుద్ధరించాలన్న డిమాండ్ న్యాయసమ్మతమైందని, జర్నలిస్టులు ప్రజలకు సమయానుకూలంగా, పారదర్శకంగా సమాచారం చేరవేయడంలో విశేష పాత్ర పోషిస్తున్నారని, ఈ అంశంపై తాను లోక్‌సభలో ప్రశ్నించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

## గోదావరి - కావేరీ నదుల అనుసంధానంపై కీలక భేటీ




తెలంగాణ బ్యూరో, ఆగష్టు 22 (తీన్మార్ న్యూస్): గోదావరి- కావేరి నదుల అనుసంధానంపై జాతీయ నీటి అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆరో సమావేశంలో కొనసాగుతోంది. కేంద్ర జలసంఘం చైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో జలసౌధాలో భేటీకి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నేరుగా ఛత్తీస్‌ఘఢ్, మొత్తం 8 రాష్ట్రాల అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు. గోదావరి -కావేరి నదుల లింక్ ప్రాజెక్టుల అనుసంధానానికి ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే కేంద్ర జలశక్తి డీపీఆర్‌ను ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలకు పంపింది. ఈ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు కేంద్రానికి కీలక ప్రతిపాదనలు చేశారు. గోదావరి-కావేరి లిక్ ప్రాజెక్టులో భాగంగా తరలించే నీటిలో తెలంగాణ వాటా కచ్చితంగా ఉండేలా డిమాండ్ చేయాలని దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా ప్రాజెక్టు నిర్మాణానికి భూసేకరణ అయ్యే ఖర్చును కూడా కేంద్రమే భరించాలని సూచించారు. రాష్ట్రాల మధ్య భవిష్యత్తులో నీటి వాటాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని తెలంగాణ అధికారులు సమావేశంలో ప్రస్తావించారు. ఇచ్చంపల్లి ప్రాజెక్టుకు బదులు సమ్మక్క సాగర్‌ను పరిగణనలోకి తీసుకోవాలంటున్న తెలంగాణ సర్కార్ ఈ సమావేశంలో ప్రతిపాదనలను లేవనెత్తింది.

## ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకులను వాడొద్దు

హైదరాబాద్, ఆగష్టు 22 (తీన్మార్ న్యూస్): మరికొద్ది రోజుల్లో వినాయక ఉత్సవాలు మొదలు కానున్నాయి. అయితే పర్యావరణాన్ని కలుషితం చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకులను వాడొద్దని, మట్టి గణపతులనే పూజించాలని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ పిలుపునిచ్చింది. పర్యావరణహిత వినాయకులను పూజించాలని పిలుపునివ్వడమే కాదు ప్రతియేడు లాగే ఈ ఏడాది కూడా వేలాది మట్టి గణపతులను భక్తులకు ఉచితంగా పంచేందుకు సిద్ధం అయింది. అందుకోసం నగరంలో పలు కేంద్రాల్లో మట్టి వినాయకులను పంపిణీ చేయనున్నట్టు ప్రకటించింది. దాదాపు 34 కేంద్రాల్లో ఈ మట్టి గణపతులు పంపిణీ పూర్తిగా ఉచితం అని పేర్కొంది. నగరవ్యాప్తంగా ఆయా కేంద్రాల్లో ఈనెల 24,25,26 తేదీల్లో లక్ష వినాయక ప్రతిమలను అందుబాటులో ఉంచుతున్నట్టు తెలిపింది.

## రాజకీయాలకు అతీతంగా మేడారం జాతర నిర్వహిస్తాం

మొదటి పేజీ తరువాయి



వనం ఏర్పాటు, మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ జీవితంలో ఎమ్మెల్యేగా, ఎంపీగా, టీపీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ సమ్మక్క-సారలమ్మ జాతరలో పాల్గొని దేవతలను దర్శించుకున్నారని సీతక్క గుర్తు చేశారు. 2024 ఫిబ్రవరిలో జరిగిన జాతరలో రూ. 115 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈసారి 2026లో జనవరి 28 నుంచి 31 మధ్య జరగనున్న జాతర కోసం మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. 6 కోట్ల మంది భక్తులు సందర్శించే అతిపెద్ద గిరిజన ఉత్సవంగా మేడారం జాతర ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. రోడ్ల విస్తరణ, తాగునీటి సౌకర్యం, వైద్య సిబ్బంది, శానిటేషన్, బస్సు సౌకర్యాలు వంటి అంశాలపై త్వరలోనే సమీక్ష నిర్వహిస్తామని మంత్రి సీతక్క వెల్లడించారు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జానపద కళలది కీలక పాత్ర

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి




మహబూబ్ నగర్, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జానపద కళలు కీలక పాత్ర పోషించాయి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయ జానపద కళలు దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే కేక్ కట్ చేసి కళాకారులకు అంతర్జాతీయ కళాకారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ, బోనాలు, ఒగ్గుకథలు వంటి సాంప్రదాయ కళారూపాలు తెలంగాణ సంస్కృతిని, ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ నాడు తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశాయని, కిన్నెర మొగులయ్య వంటి కళాకారులు తమ ప్రదర్శనల ద్వారా ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో సహాయపడ్డారన్నారు. ఉద్యమం సమయంలో జానపద కళలు నాడు తెలంగాణ ఉద్యమానికి సాంస్కృతిక, సామాజిక ఆయుధాలుగా పని చేశాయన్నారు. తెలుగు వారికి అపూర్వమైన జానపద కళా వారసత్వం ఉన్నది అన్నారు. ఒక జాతి నిర్మాణానికి అవసరమైన ఆకారాలు జానపద కళలు అందిస్తాయి అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఇలాంటి సంస్కృతీ వారసత్వాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని ఆయన తెలిపారు. ఎన్నో రకాల జానపద ప్రదర్శన కళలు తెలుగు నేలను సుసంపన్నం చేశాయని. శతాబ్దాలుగా ప్రజలకు వినోదాన్ని, విజ్ఞానాన్ని అందించాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి నాయకులు గుండా మనోహర్, ఇమ్మడి పురుషోత్తం, కళాకారులు టంకర శ్రీనివాస్, ఎదిర రవిశంకర్ , కేశవులు, నర్సింహులు, ఝాన్సీ, దివ్య, బాలీశ్వరీ, వెంకటేష్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు సేవాభావంతో వైద్యం అందించాలి

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని మహబూబ్ నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రంగయ్య క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగులకు అందుబాటులో ఉంటూ సేవాభావంతో నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ సంపత్ కుమార్ సింగ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం



చర్ల, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలంలో చర్ల గ్రామంలో పలు అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణాలు మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు మండల నాయకులు సమన్వయంతో కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కటింగ్ చేసి పనులను ప్రారంభించారు. మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడామే లక్ష్యంగా పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కౌన్సిలర్ ను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బాలసాని



ఖమ్మం, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై కాలికి ఆపరేషన్ చేయించుకుని వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న మాజీ కౌన్సిలర్ భాదే వెంకన్నని ఈరోజు పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్. మాజీ ఎమ్మెల్సీ వెంట పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వాలబోయిన వెంకటేశ్వర్లు, 27వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ జానీ, బంధం నాగేశ్వరరావు మరియు బాలసాని వీరాభిమానులు చింతల మల్లేశం, వడ్డెల్లి లెనిన్ చౌదరి, కుర్రా రంగారావు తదితరులు ఉన్నారు.

# ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్ నగర్, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని తువ్వగడ్డ లో MGNREGS నిధులు 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనాన్ని, ఫత్తేపూర్ గ్రామాల్లో MGNREGS నిధులు 20 లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ భవనాన్ని, ఎస్సి సబ్ ప్లాన్ క్రింద 25 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్ ను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. కొత్తగా వేసిన బోరు మోటారు ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని ఆరోపించారు. రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదవారి కడుపు మార్చిందన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మోసం చేశారని చెప్పారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని, గృహజ్యోతి పథకం కింద పేదవారికి 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, పేదవారి కడుపు నింపేందుకు రేషన్ కార్డులు ఇచ్చి, రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని, రైతు బంధు ఇస్తున్నామని, వారు పండించిన పంటకు మద్దతు ధర, బోనస్ కూడా ఇస్తున్నామని, రైతు కూలీలకు సైతం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నట్లు చెప్పారు. త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు వస్తాయని ఆయన హామీ ఇచ్చారు. మిమ్మల్ని కడుపులో పెట్టుకొని చూసుకుంటున్న ప్రజా ప్రభుత్వాన్ని నిండుమనసుతో దీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,నాయకులు సుధాకర్ రెడ్డి, శాంతన్న యాదవ్, రమేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, గోవింద్ యాదవ్, పండరి నాథ్, చంద్రా నాయక్, మంగ్య నాయక్, శంకర్ నాయక్, ప్రవీణ్ కుమార్, రాజు యాదవ్, భాస్కర్, నరేష్, రాజు నాయక్, రాము నాయక్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మార్వాడి మాఫియాను అరికట్టాలి

నాసిరకం వస్తువులతో మార్వాడీల మోసం

మార్వాడి హటావో తెలంగాణ బచావో

అంటూ దుకాణాలు బంద్ చేసి ర్యాలీ నిర్వహించిన వ్యాపారులు



సూర్యాపేట జిల్లా, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా కేంద్రంలో మర్వాడి వ్యాపారులు ఇబ్బడి ముబ్బడిగా దుకాణాలను ఏర్పాటు చేసి నాసి రకం వస్తువులు విక్రయిస్తూ స్థానిక వ్యాపారుల పొట్టగొడుతున్నారని సూర్యాపేట పట్టణ సిమెంట్, ఐరన్ హార్డ్వేర్, శానిటరీ, పెయింట్స్, ప్లైవుడ్, శానిటరీ, ఎలక్ట్రికల్ వ్యాపార సంఘాల జెఎసి అధ్యక్షులు ఫిరోజ్, సోమ దయాకర్, వెంపటి నవీన్, భాగ్యశ్రీ వెంకటేశ్వర్లు లు అన్నారు.ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో మార్వాడి మాఫియాను అరికట్టాలని కోరుతూ నిర్వహిస్తున్న బందులో భాగంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో దుకాణాల బంద్ నిర్వహించి నిరసన వ్యక్తం చేసి పట్టణంలో ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్వాడి వ్యాపారులు పెద్ద ఎత్తున దుకాణాలు ఏర్పాటు చేస్తూ నాసిరకం వస్తువులు విక్రయిస్తున్నారని అన్నారు. వారు తెచ్చే వస్తువులకు టాక్స్ కట్టరని అలాగే వినియోగదారుడికి బిల్లు ఇవ్వరని అన్నారు. మార్వాడి వ్యాపారుల కారణంగా తాము 50 రూపాయలకు తెచ్చిన వస్తువును 50 రూపాయలకు అమలేకపోతున్నామని వారు 30 రూపాయలకు తెచ్చిన వస్తువును 50 రూపాయలకు అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో మా వ్యాపారాలు నడవక కిరాయిలు కూడా వెళ్లే పరిస్థితి లేదన్నారు. అంతే కాకుండా మార్వాడి దుకాణాల్లో వాళ్లకు చెందిన వారిని వర్కర్లుగా పెట్టుకోవడంతో స్థానిక వర్కర్లు ఉపాధి కోల్పోవడం జరుగుతుందన్నారు. తాము నాణ్యమైన మొదటి రకం వస్తువులను విక్రయిస్తుంటే ప్రజలు నమ్మడం లేదని దీంతో మా వ్యాపారాలు దెబ్బతింటు ఉపాధి కోల్పోయే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రతి రోజు మోహం మోహం చూసుకునే స్థానికులకు మేము నాసిరకం వస్తువులు విక్రయించలేమని ప్రజలు ఈ విషయాన్ని గమనించి మార్వాడీ దుకాణాలను దూరం పెట్టాలని కోరారు. మార్వాడి వ్యాపారులతో స్థానిక వ్యాపారులు జీవనం కొనసాగించే పరిస్థితి లేదని ప్రభుత్వాలు అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకొని మార్వాడీల నాసిరకం వ్యాపారాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు. మార్వాడీలు ఈక్కడ వ్యాపారం చేయాలంటే నాణ్యత గల వస్తువులను మాత్రమే విక్రయించాలని, ఇక్కడి వారిని మాత్రమే పనిలో పెట్టుకోవాలని లేని పక్షంలో వ్యాపారుల మంత కలిసి తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యాపార సంఘాల జేఏసీ నాయకులు ధర్మారావు, నల్లపాటి శ్రీధర్ శ్రీకాంత్, పూర్ణ, వేంపతి సతీష్,గన్నారపు సురేష్, అశోక్, ప్రశాంత్, సైదులు, శ్రీనివాస్, శ్యామ్, ఉమాశంకర్, వేణు, బ్రహ్మాచారీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం మణుగూరులోని మహాత్మా జ్యోతిబా ఫూలే పాఠశాల మరియు తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల మరియు వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ తరగతి గదులు, భోజనశాల, వసతి గృహాలు, పాఠశాల పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. హాస్టల్ తనిఖీ సమయంలో విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటించి, వసతి సౌకర్యాలు, పరిశుభ్రత, త్రాగునీరు, మంచం, దుప్పట్లు, స్నానాల గదులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. తరగతి గదులను సందర్శించిన ఆయన, విద్యార్థుల చదువుపై ఆసక్తి, ఉపాధ్యాయుల బోధన నాణ్యత, అభ్యాస స్థాయి పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, ప్రభుత్వమందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయులు పాఠ్యబోధనతో పాటు పోటీ పరీక్షల శిక్షణను కూడా అందించాలని ఆయన గైడ్ చేశారు. భోజనశాల పరిశీలనలో, ఆహార పదార్థాల నిల్వ, వంటశాల శుభ్రత, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను కలెక్టర్ ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. తాజా పదార్థాలతోనే వంట చేయాలని, ఆహారం పోషకాహారంతోనూ, రుచికరంగానూ ఉండేలా జాగ్రత్త పడాలని సిబ్బందికి ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదు అని, వసతి, భోజనం, శుభ్రత, భద్రతపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి అని ఆదేశించారు. విద్యార్థులు పుస్తకాలతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రతిభ కనబరచేలా అవకాశాలు కల్పించాలి అన్నారు. పాఠశాలల నెలకొన్న సమస్యలపై నివేదికలు అందించాలని తక్షణమే పరిష్కారం చూద్దామని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# విద్య, వైద్యం, సంక్షేమ హాస్టల్ లో అన్ని ఆకస్మిక తనిఖీలే

అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



మంగపేట, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): జిల్లాలో విద్య, వైద్యం, సంక్షేమ హాస్టల్ లో జిల్లా అధికారులచే ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పేర్కొన్నారు. తనిఖీలు చేపట్టినప్పుడు ఉద్యోగులు అందుబాటులో లేకపోయిన, హాస్టల్ లో మెను అమలు చేయకపోయినా, సిబ్బంది విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం మంగపేట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో క్లాసు రూమ్ లను, డైనింగ్ హాలు ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సబ్జెక్టుల వారీగా వివరాలు అడిగి తెలుసుకొని, తెలుగు, ఇంగ్లీష్ పై పట్టు సాధించాలని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకొని పోటీ తత్వంలో ముందుకు వెళ్లాలని అన్నారు. మీరు మంచిగా చదువుకోని మీ తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులతో కలిసి

మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఇన్‌బి పేషంట్ వార్డును ,ల్యాబ్ టెక్నీషియన్ గదిని, డెలివరీ రూమును, మందుల నిలువలు గదిని, ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించారు. ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగుల వద్దకెళ్లి ఆరోగ్య పరిస్థితి వివరాలను, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ టెక్నీషియన్, మందుల నిల్వాలా గదులను పరిశీలించి, వైద్య సేవలకు సరిపడా మందులు, ఎమర్జెన్సీ మందుల నిల్వలను ఉంచుకోవాలని, లేనియెడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టి సమకూర్చుకోవాలని, జ్వరముతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి టెస్టులను చేయాలని సూచించారు. మండల ఆరోగ్య కేంద్రం పరిధిలోని విద్యార్థిని- విద్యార్థుల వసతి గృహాలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని, గ్రామాలలో కూడా అవసర నిమిత్తం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని మెడికల్ ఆఫీసర్ని ఆదేశించారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ నియంత్రణ కార్యక్రమాలు, గ్రామాలలో అమలు తీరును వైద్యాధికారులు, సూపర్వైజర్స్ నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్, ఎం పి ఓ శ్రీనివాస్, మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్. స్వప్నిక, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శారద, సూపర్వైజర్స్ ముత్తమ్మ , పద్మ , ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాతర కార్యక్రమంలో భాగంగా 32 లక్షలతో నిర్మాణ పనులకు శంకుస్థాపన

వరంగల్ జిల్లా, ఆగస్టు 2025 (తీన్మార్ న్యూస్): ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకు సాగేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర - 2025 కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధి లోని దివిటిపల్లి గ్రామంలో శుక్రవారం ఎంజిఎన్ఆర్ఈజిఎస్ క్రింద 12 లక్షల రూపాయల వ్యయంతో నూతన అంగనవాడి భవన నిర్మాణానికి, 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించే కడారిగూడెం గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవితో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంజిఎన్ఆర్ఈజిఎస్ ఉపాధి హామీ కూలీల లబ్ధిదారులకు పశువుల కొట్టం, మామిడి తోట పెంపకపు మంజూరు పత్రాలు ఎమ్మెల్యే నాగరాజు, జిల్లా కలెక్టర్ సత్య శారద అందజేశారు. తదనంతరం వన మహోత్సవంలో భాగంగా స్కూల్ ఆవరణలో వారు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్లకు ధీటుగా అంగన్వాడి స్కూల్ లను అందుబాటులోకి తీసుకొని వచ్చి పిల్లలు వస్తువులు, రంగులు గుర్తుకు పట్టే విధంగా శిక్షణ అలాగే ఊర్లో పిల్లలను అంగన్వాడిలో వదలి వారి పనులకు వెళ్తారు కావున అంగన్వాడి వర్కర్ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. ఈ నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి మనమే నిర్మాణం చేసుకుందాం అన్నారు. గ్రామస్తులు ఎవరు పిల్లలను ప్రైవేట్ స్కూల్ లకు పంపద్దనీ ప్రభుత్వ స్కూల్లో అని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రైవేట్ స్కూల్ల ధీటుగా ప్రభుత్వ స్కూల్లను తీర్చిదిద్దుతు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళున్నారన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక సుమారు 18 నెల్ల కాలంలో విద్యార్థుల కోసం 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తీసుకొని రావడం జరిగింది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ గ్రామానికి 12 ఇందిరమ్మ ఇళ్లలను కేటాయించడం జరిగింది అన్నారు. అందులో సుమారు ఇప్పటికి 9 ఇండ్లు నిర్మాణ పూర్తి చేసుకుని విధంగా ఉన్నాయిన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి 3500 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించగా నాది దళిత నియోజకవర్గం నాకు ఇంకో 1500 ఇండ్ల కేటాయించామని సీఎం రేవంత్ రెడ్డిని, మంత్రి పొంగులేటి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రామీణ ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న అభివృద్ధి పనులు మరింత పారదర్శకంగా ఉండేలా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. పనుల జాతర కార్యక్రమాల్లో భాగంగా

పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం 25 కోట్ల 31 లక్షల రూపాయల అభివృద్ధి పనులను ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించుకోవడం, శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందన్నారు. అందులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం క్రింద 11కోట్ల 14 లక్షల రూపాయల వ్యయంతో 3003 పనులైన పశువుల కొట్టాల నిర్మాణం కోళ్ల షెడ్లు, గొర్రెల షెడ్లు, కొత్త వ్యవసాయ బావుల నిర్మాణం పండ్ల తోట గల పెంపకం చెక్ డాములు అజోలా పిట్లో నిర్మాణాలకు వాళ్లు శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని, వాటర్ షెడ్ ద్వారా 3.97 కోట్ల రూపాయల వ్యయంతో 254 పనులైన ఫారం పాండ్స్, చెక్ డ్యామ్ ల నిర్మాణం, స్వచ్ఛభారత్ గ్రామీణ్ పథకం కింద 7.26 కోట్ల రూపాయల వ్యయంతో 2870 పనులైన మరుగుదొడ్లు కమ్యూనిటీ సోక్ పిట్ వేస్ట్ నిర్వహణ, అదేవిధంగా పంచాయతీరాజ్ ద్వారా 3 కోట్ల రూపాయల వ్యయంతో గ్రామపంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకంలో ఎక్కువ రోజులు పని చేసిన కుటుంబాలకు, నిబద్ధతతో పని చేసిన వర్కర్లు పారిశుద్ధ్య కార్మికులకు కలెక్టర్, ఎమ్మెల్యే లు సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే ఆధ్వర్యంలో యూరియాకు బదులుగా నానో యూరియా లిక్విడ్ డ్రోన్ తో స్ప్రే చేసే విధానంపై వ్యవసాయ శాఖ రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామిరెడ్డి, డిడబ్ల్యు ఓ రాజమణి, పంచాయితీ ఈఈ ఇజ్జగిరి, వర్ధన్నపేట ఏఎంసీ ఛైర్మన్ నరకుడు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




# పనుల జాతర ను సద్వినియోగం చేసుకోవాలి




రఘునాథపల్లి, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): శుక్రవారం జనగామ జిల్లా రఘునాథపల్లి

గ్రామ పంచాయతీలో ఏర్పాటుచేసిన గ్రామ సభకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం రాంబాబు తో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పాల్గొని పనుల జాతర-2025 కార్యక్రమం ప్రారంభించారు. ఈ గ్రామసభలో ఆసక్తి గల లబ్దిదారులు పశువుల కొట్టాలు, వ్యక్తిగత సోక్ పిట్‌ల కోసం దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు (నరేగ) ఎంసిసి పనుల జాతరలో అర్హులైన వారందరూ తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. జాబ్ కార్డు లేని వారు పొందాలని, పనుల జాతర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే అర్హులైన లబ్ధిదారులు పశువుల కొట్టాలు, మేకల షెడ్ లు,, చెక్ డ్యామ్‌లు, పౌల్ట్రీ షెడ్‌లు మొదలైన పనులు చేపట్టేందుకు ఈ పనుల జాతర కార్యక్రమంలో మంజూరి పొందవచ్చునన్నారు. ప్రధానంగా మహిళల పాత్ర ముఖ్యమైనదని, మహిళా శక్తి సంఘాల ద్వారా కావలసిన పనులను చేపట్టవచ్చునని అన్నారు. వ్యక్తిగత సోక్ పిట్ లబ్ధిదారులు ముందుకు రావాలని మంజూరు చేస్తామన్నారు. అత్యధికముగా ఎక్కువ రోజులు పనిచేసి ఎక్కువ వేతనాలు పొందిన ఉపాధి హామీ కూలీలను , కార్మికులను అదనపు కలెక్టర్ సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కోదండరాం ఎంపీడీవో జి శ్రీనివాసులు ఏపిఎం ఎల్ల స్వామి ఏపీఓ బి శ్రీనివాస్, ప్రజా ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఆశా లు, సామాజిక సహాయ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




మహబూబాబాద్ జిల్లా, ఆగస్ట్ 22 (తీన్మార్ న్యూస్): విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ మండలం రెడ్యాల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల తరగతి గదులను, చుట్టూ పరిసరాలను, టాయిలెట్స్ పరిశీలించి వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల పై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థుల యొక్క గదులను, వంటగదిని, డైనింగ్ హాలును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. తరగతి గదిలో విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని, వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు విద్యను అభ్యసించడంలో మెలుకువలు నేర్చుకోవాలని అన్నారు. టీచర్స్ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలని తెలిపారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

# వీసీకి శుభాకాంక్షలు తెలిపిన పార్ట్ టైం అధ్యాపకులు



హన్మకొండ, కేయూ ఆగష్టు 22 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ పార్ట్ టైమ్ అసోసియేషన్ అధ్వర్యములో కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ఆచార్య. ప్రొ. ప్రతాపరెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఈ నెల 19,20,21 తారీకు లలో తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ కాన్ఫరెన్స్ నిర్వించటం వల్ల యూనివర్సిటీ పేరు ప్రఖ్యాతలు దేశవ్యాప్తంగా తెలవటం జరిగినదన్నారు. ఇలాంటి కాన్ఫరెన్స్ లు ఇంకా ఎక్కువగా నిర్వాహించి, మంచి అకాడమిక్ వాతావరణం ఏర్పాటయ్యే విధముగా చూడాలని కోరారు. అధ్యాపకుల యొక్క మద్దతు తమకు ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ సమావేశములో జనరల్ సెక్రటరీ డాక్టర్ కె. నాగేశ్వరావు, చీఫ్ అడ్వైజర్ డాక్టర్ ఓ. మోహన్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.భారత్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఆర్ ఎస్ ఎస్ చారీ, సీనియర్ లెక్చరర్స్ డాక్టర్ డి.శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ పీ. మహేందర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆడేక్వాసి సమస్యలు పరిష్కరించాలి

## ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయుల రౌండ్ టేబుల్ సమావేశం



ఆదిలాబాద్, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): ఎస్సీ ఎస్టీలకు చెందిన ఉపాధ్యాయులకు పదోన్నతుల్లో జరుగుతున్న అన్యాయాన్ని నిరసిస్తూ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘల పిలువు మేరకు ఈ రోజు డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ భవనంలో బహుజన టీచర్స్ ఫెడరేషన్ సంఘం అధ్యక్షులు కాంబ్లే విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జీవో ఎం ఎస్ నెంబర్ 2 తేదీ 9-1-2004 లో ఉన్న అడేక్వాసీని సవరించి ఓపెన్ మెరిట్ లో వచ్చిన ఎస్సి ఎస్టీ లను ఓపెన్ లో పదోన్నతి ఇవ్వాలి అని తరువాత రిజర్వేషన్స్ ప్రకారం ఇవ్వాలి అని అన్నారు. అలా ఇవ్వని పక్షంలో ఎస్సీ ఎస్టీ లకు పదోన్నతులలో రిజర్వేషన్స్ ఇచ్చి కూడా ఉపయోగం లేకుండా పోతుంది అన్నారు. ఒకవేళ జీవో నెంబర్ 2ను మార్చి అడేక్వాసీ సవరణ చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాము, అదే విదంగా సెప్టెంబర్ 21 నా తలపెట్టే ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జె ఎ సీ ఆధ్వర్యంలో తలపెట్టిన ఉద్యోగ గర్జన నను విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు. అదేవిదంగా అడేక్వాసీ ని రద్దు చేయడానికి అన్ని డిపార్ట్మెంట్ ల వారీగా జె ఎ సీ గా ఏకమై పోరాడాలి అని అన్నారు. మనము ఇంకా ఏకం కాలేకపోతున్నాం. అందరం ఏకం అయ్యి సమస్యను ను అడేక్వాసీ ని సవరణ చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో %ఖుఖ% జిల్లా ప్రధాన కార్యదర్శి చవాన్ నరేష్, %ూజూ% సంఘం జిల్లా అధ్యక్షులు కూర పోచన్న, %ఱుఖ% జిల్లా కన్వీనర్ ఈ. నగేష్, కో కన్వినర్ బొర్రా నగేష్, బహుజన టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు సూరం పోచన్న, కార్యదర్శి కుమ్మరి సత్యనారాయణ పాల్గొన్నరు.

# డిసెంబర్‌లో సిబ్బంది లేకుండా తొలి అంతరిక్ష ప్రయాణం

న్యూ ఢిల్లీ, ఆగష్టు 22 (తీన్మార్ న్యూస్): ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి సిబ్బంది లేని మానవ అంతరిక్ష ప్రయాణ మిషన్ గగన్‌యాన్, G1, ఈ ఏడాది డిసెంబర్‌లో హాఫ్-హ్యూమనాయిడ్ రోబోట్ - వ్యోమిత్రతో తన మొదటి పరీక్షా విమానాన్ని నిర్వహించే అవకాశం ఉందని అన్నారు. న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో ప్రసంగించిన శ్రీ నారాయణన్, గగన్‌యాన్ బాగా అభివృద్ధి చెందుతోందని, ఇప్పటివరకు 80 శాతం పరీక్షలు లేదా దాదాపు ఏడు వేల 700 పరీక్షలు జరిగాయని అన్నారు. మిగిలిన రెండు వేల 300 పరీక్షలు వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తవుతాయని ఆయన తెలిపారు. ఇస్రో సాధించిన ఇతర విజయాలను హైలైట్ చేస్తూ, ఈ సంవత్సరం ఇప్పటివరకు 196 విజయాలు సాధించామని, వాటిలో GLEX-2025 మరియు హై-థ్రస్ట్ ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ సిస్టమ్ కూడా ఉన్నాయని నారాయణన్ అన్నారు. USA యొక్క 6 వేల 500 కిలోగ్రాముల కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని భారతీయ లాంచ్‌ప్యాడ్ నుండి ప్రయోగించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం ఆదిత్య L1 నుండి 13 టెరాబిట్‌ల డేటాను శాస్త్రీయ సమాజానికి అందించామని ఆయన హైలైట్ చేశారు. ఆక్సియం-4 మిషన్‌లో ఇస్రో పాత్ర గురించి ఇస్రో చీఫ్ మాట్లాడుతూ మిషన్‌ను సురక్షితంగా ప్రయోగించడంలో ఇస్రో సాంకేతిక నైపుణ్యం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. ఫాల్కన్-9 రాకెట్ మొదటి దశలో గమనించిన LOX లీకేజీని ఇస్రో సరిచేసి, విపత్తు వైఫల్యాన్ని నివారించిందని ఆయన పేర్కొన్నారు.

# కేజీ సేల్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## నచ్చిన వస్త్రాలను కేజీలో కొనుగోలు చేసుకోవచ్చు



సూర్యాపేట, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): వివిధ రకాల దుస్తులను అతి తక్కువ ధరలో కేజీ సెల్ రూపంలో ఏర్పాటు చేసిన అవకాశాన్ని ప్రజలంతా ఉపయోగించుకోవాలని సాయ ఫ్యాషన్స్ బ్రాండ్ ఫ్యాక్టరీ నిర్వాహకులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని రవి కన్వెన్షన్ హాల్లో సాయ ఫ్యాషన్స్ బ్రాండ్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేజీ సేల్ వస్త్రాల విక్రయ ఎగ్జిబిషన్ను ప్రారంభించి మాట్లాడారు. నేటి నుండి పది రోజుల వరకు ఈ అవకాశాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచామని నచ్చిన వస్త్రాలను కేజీ రూపంలో కొనుగోలు చేయవచ్చని కేజీకి 999 ధర ఉందని తెలిపారు. మహిళలకు చిన్నారులకు యువకులకు పురుషులకు వివిధ డిజైన్లలో అధునాతన వస్త్రాలను అందుబాటులో ఉంచామన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు మన్నికైన వస్త్రాలను అందించేందుకు ఈ కేజీ సెల్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో నిర్వాహకులు ప్రజలు పాల్గొన్నారు.

# విద్యుత్ స్తంభాలపై కేబుల్ల విషయంలో హైకోర్ట్ సీరియస్

మొదటి పేజీ తరువాయి

జస్టిస్ నగేశ్ భీమపాక మరోసారి విచారణ జరిపిపారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై న్యాయమూర్తి తీవ్రవ్యాఖ్యలు చేశారు. ఇటీవల రామంతాపూర్ లో శ్రీకృష్ణామి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి కేబుల్ వైర్ నుంచి విద్యుత్ సరఫరా కావడం వల్ల ఐదుగురు మరణించిన ఘటను ఈ సందర్భంగా జడ్జి ప్రస్తావించారు. బర్త్ డే రోజే తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడి ఘటనపై ఉద్వేగభరిత వ్యాఖ్యలు చేశారు. కేకు కోయాల్సిన 9 ఏళ్ల బాలుడు తలకొరివి పెట్టడం కలిచివేసిందన్నారు. పసి హృదయం పగిలిపోయింది, అందరం బాధ్యులమేనన్నారు. సమాజం సిగ్గుతో తలదించుకోవాలన్నారు. చలనరహిత చట్టాలతో ప్రజల ప్రాణాలను ఎలా కాపాడగలమని ప్రశ్నించారు. రామాంతపూర్ ఘటన నేపథ్యంలో విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను యుద్ధప్రాతిపదికన తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిర్ణయంపై ఎయిర్ టెల్ సంస్థ హైకోర్టును ఆశ్రయించగా ఈ పిటిషన్ పై శుక్రవారం మరోసారి విచారణ జరిపింది.

**కరెన్సీ నోట్లపై గాంధీని బాగానే గుర్తు పడతారు:**

విద్యుత్ ప్రమాదంపై ఎవరికి వారు చేతులు దులుపుకుంటే ఎలా అనిజస్టిస్ నగేశ్ భీమపాక సూటి ప్రశ్న వేశారు. వైర్ల బరువుతో స్తంభాలు ఒరిగిపోతున్నాయన్న పిటిషనర్ల వాదనపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. మామూళ్లతో కొందరు ఉద్యోగుల జేబులు బరువెక్కుతున్నాయని ఘాటు వ్యాఖ్యలు చేశారు. స్తాంభాలపై అన్ని వైర్లు నల్లగా ఉన్నందునా గుర్తుపట్టలేకపోయామన్న పిటిషనర్ వాదనకు కరెన్సీ నోట్లపై ఉన్న గాంధీని మాత్రం బాగనే గుర్తుపడతారని చురకలు అందించారు. ఒకరినొకరు నిందించుకోకుండా ఇలాంటివి పునరావృతం కానివ్వొద్దని సూచించారు. చట్టాలు కఠినంగా ఉంటే అమలు చేయలేం, సులభంగా ఉంటే ప్రజలు ఆచరించరని వ్యాఖ్యానించారు.

# ఐటీఐలో వాక్-ఇన్ అడ్మిషన్లు

## ఈ నెల 28 చివరి తేదీగా ప్రిన్సిపాల్ జుమ్లానాయక్ ప్రకటన

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): ప్రతి ప్రభుత్వ ఐటీఐలో వాక్-ఇన్ అడ్మిషన్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, దరఖాస్తు చేయడానికి ఈ నెల 28 చివరి తేదీ అని ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ జుమ్లానాయక్ టెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు 10వ తరగతి సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐటీఐ/ ఏటిసి భూపాలపల్లి నందు ప్రవేశానికి నేరుగా హాజరు కావవొచ్చని తెలిపారు. ఇంటర్/డిగ్రీ/పాలీటెక్నిక్/బీఈడీ/టీటీసీ పాస్ లేదా ఫెయిల్ అయిన వారు కూడా చేరొచ్చని, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కోర్సులు అభ్యసించడం ద్వారా ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఇతర వివరాలకు ఐటీఐ కళాశాల, భూపాల పల్లి ప్రిన్సిపాల్ నంబర్ 85004 64992, లేదా

కార్యాలయ నంబర్ 8500465034 కాల్ చేయాలని ఆయన సూచించారు. ఆన్లైన్ ద్వారా / పని దినములులో తక్షణ అడ్మిషన్స్ కొరకు నేరుగా ఐటీఐ/ఏటిసి కేంద్రానికి రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు వెబ్ సైట్ https://iti.telangana.gov.in సంప్రదించాలని తెలిపారు.

# అభివృద్ధి పనులను చేసేందుకే పనుల జాతర

**పనుల జాతర కార్యక్రమం 2025 ఘనంగా ప్రారంభం**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**




ఏటూరు నాగారం, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): వివిధ రకాల అభివృద్ధి పనులను చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పనుల జాతర కార్యక్రమమని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. శుక్రవారం ఏటూరు నాగారం మండలం చిన్నబోయినపల్లి గ్రామ పంచాయతీలో పనుల జాతర ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు తో కలిసి ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకానికి (MGNREGS) సంబంధించి మొత్తం 266 పనులు చేపట్టబడి ఉన్నాయని, వాటిని గ్రామ ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి కార్మికుడు రోజుకు రూ. 307 లబ్ధి పొందే అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా చిన్నబోయినపల్లి గ్రామపంచాయతీలో రైతులకు క్యాటిల్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన, ఇంకుడు గుంతల నిర్మాణం, నీటి సంరక్షణ కార్యక్రమాల ను ప్రారంభించారు. అదేవిధంగా, వ్యక్తిగత పనుల కింద పౌల్ట్రీ షెడ్లు, నాడెపు కంపోస్ట్ పిట్లు, అజోల్ల పెంపకం, ల్యాండ్ డెవలప్మెంట్, హార్టికల్చర్ ప్లాంటేషన్, టాయిలెట్ నిర్మాణాలు మొదలైన కార్యక్రమాలు చేపట్టాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామంలో ప్రతి కుటుంబానికి చెందిన సభ్యులు జాబ్ కార్డు వినియోగించుకొని ఉపాధి హామీ పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. కొత్తగా ఎవరికైనా పనులు కావలసిన సందర్భంలో, సంబంధిత అధికారులు అవసరమైన సహాయం అందిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో అత్యుత్తమంగా పనిచేసిన కార్మికులు, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కల పెంపకానికి సేవలందించిన వారు, పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న దివ్యాంగులు తదితరులకు కలెక్టర్ శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ శ్రీనివాస్, ఎం పి ఓ, ఏ పి ఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మిరపనారు మడులను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి




కన్నాయి గూడెం, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): శుక్రవారం మండలంలోని తుపాకుల గూడెం మరియు లక్ష్మీపురం గ్రామాలలోని మిరప నారు మడులను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంతో నారు మడులలో వేరుకుళ్లు మరియు కాండం కుళ్ళు, ఆకు మచ్చ తెగుళ్లను గమనించడం జరిగింది. వేరుకుళ్లు వచ్చినపుడు నారు మడులలో నారు గుంపులుగా చనిపోవడం ప్రధాన లక్షణం, ఇది గమనించిన వెంటనే రైతులు నివారణ కొరకు 2 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ ను ఒక లీటర్ నీటిలో కలిపి నాడు మడులు తడిసే విధంగా పోసుకోవాలి. కాండం కుళ్ళు సోకిన నారు మడులలో కాండం పై భాగంలో మచ్చ ఏర్పడి అక్కడికి విరగడం గమనించడం జరుగుతుంది, దీని నివారణకు ప్లాంటోమైసిన్ 2 గ్రాములు లీటర్ నీటికి, లేదా అజాక్సీస్ట్రోబిన్ 1 మిల్లీ ఒక లీటర్ నీటిలో కలిపి నారు తడిసే విధంగా పిచికారీ చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి మహేష్ ఒక ప్రకటనలో తెలిపినారు.

# యూరియా కోసం అన్నదాతల గోసలు




గోరుకొత్తపల్లి, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండల కేంద్రంలోని నూతనంగా ఏర్పడిన ఆగ్రో ఏజెన్సీ కేంద్రం దగ్గర మండలంలోని చుట్టుపక్కల గ్రామాల నుండి వందల సంఖ్యలో కోసం ఉదయం 6 గంటల నుండి పడిగాపులు కాస్తున్న రైతులు, దాదాపుగా మండల కేంద్రంలో చుట్టుపక్కల 10 గ్రామాలు నుండియూరియా కోసం వచ్చి బారులు తీరారు. పంటలకు సరియైన సమయంలో ఎరువులు అందించకపోతే పంట నష్టాలు బాగా ఏర్పడతాయని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం మరియు అధికారులు సకాలంలో యూరియా పంపిణీ చేయవలసిందిగా రైతులు కోరుతున్నారు. ఈ సందర్భంగా మా తీన్మార్ న్యూస్ ప్రతినిధి గోరి కొత్తపల్లి మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ను వివరణ కోరగా నూతనంగా ఏర్పడిన మండలం కాబట్టి సొసైటీ అందుబాటులో లేకపోవడం వలన ఎరువులు ఆలస్యం అవుతుందని తెలియజేశారు.

# విద్యా ప్రమాణాలు బాగుండాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**జడ్పీ హైస్కూల్, అంగన్వాడిల్లో కలెక్టర్ తనిఖీలి**






హనుమకొండ జిల్లా, ఆగస్టు 22 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే విద్యా ప్రమాణాలు బాగుండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. హసన్ పర్తి మండలం వంగపహాడ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇదే ప్రాంగణంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పలు తరగతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏడు, పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతి గదిలో సాంఘిక శాస్త్రంలోని జాతియోధ్యమ పాఠ్యాంశాన్ని ఉపాధ్యాయుడు బోధిస్తుండగా పాఠ్యాంశంలో ఉన్నట్లుగా దేశ పటాన్ని చూపిస్తూ ఆనాటి ప్రాంతాలను విద్యార్థులు గుర్తించాలని కలెక్టర్ సూచించగా విద్యార్థులు గుర్తించారు. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఉపాధ్యాయులు నిర్వహించిన ప్రారంభ పరీక్ష , దానికి సంబంధించిన జవాబు పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఏడో తరగతి విద్యార్థులతో ఆ ప్రశ్న పత్రంలోని ప్రశ్నలకు విద్యార్థులను కలెక్టర్ జవాబులు అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఉపాధ్యాయులు మెరుగుపరచాలని సూచించారు. త్వరలో పాఠశాలను మళ్లీ సందర్శిస్తానని, ఆ రోజు నాటికి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా ప్రమాణాలతో పాఠ్యాంశాల బోధన సాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలోనే ఉన్న అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారుల సంఖ్య, అక్కడ అందుతున్న సౌకర్యాలను గురించి ఆరా తీశారు. గ్రామానికి చెందిన విద్యార్థులు బయటకు వెళ్లి చదువుకోవడానికి గల కారణాలను ఆరా తీసి నివేదికను సమర్పించాలని ఎంఈఓ శ్రీనివాస్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంఈఓ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల జైలులో ఉంటూ ప్రభుత్వాన్ని నడిపారు

**రేపు ఎవరైనా ఇలాగే చేస్తే ఎలా ? ● అవినీతి కేసుల్లో సమస్య రాకుండా చట్టం**

**విపక్షాల అభ్యర్థి సుదర్శన్ రెడ్డి వామపక్షవాది ● హోంమంత్రి అమిత్ షా**



**తిరువనంతపురం, ఆగస్ట్ 22:** తప్పు చేస్తే నేతలను పదవుల నుంచి తొలగించే బిల్లును తీసుకు రావడాన్ని హోంమంత్రి అమిత్ షా సమర్థించారు. అవినీతి తదితర ఆరోపణల్లో జైలుకు వెళ్లినా పదవులు పట్టుకుని వేళ్లాడడం వల్లనే ఈ బిల్లు ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. కేరళలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమిత్‌షా దీనిపై మాట్లాడారు. భారత్ స్వాతంత్య్రం పొందిన ఈ 75 ఏళ్లలో ఇలాంటి బిల్లు ఎప్పుడూ రాలేదన్నారు. ఈ చట్టం ఎంత అవసరమో తెలుపుతూ.. దిల్లీ మాజీ సీఎం కేజీ్రవాల్ ప్రస్తావన తీసుకొచ్చారు. కేజీ్రవాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు. జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజీ్రవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణంలో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా? గతంలో దిల్లీని భాజపా ప్రభుత్వం పాలించింది. కానీ, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. కేజీ్రవాల్ అరెస్టయిన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఇలాంటి నిబంధనను రాజ్యాంగం రూపొందించినప్పుడే ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులవుతారని ఆ సమయంలో ఊహించి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షాలైనా నైతిక బాధ్యత తీసుకోవాలని అమిత్ షా అన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ– పరిశీలనకు పంపారు. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు. కొచ్చిలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన తన ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీని, ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకొని తీవ్ర ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉంటూ సుదర్శన్ రెడ్డి వామపక్ష తీవ్రవాదానికి అనుకూలంగా తీర్పులు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ వామపక్షాల ఒత్తిడితో సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసిందన్నారు. ఆయన అభ్యర్థిగా ఎంపిక చేయడంతో కేరళలో కాంగ్రెస్ విజయానికి మిగిలి ఉన్న అవకాశం కూడా చేజారిపోయిందని విమర్శించారు. వామపక్ష తీవ్రవాదానికి సహాయం చేయడానికి సల్వా జుడుం లాంటి వారికి వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చిన వ్యక్తి ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి అని అన్నారు. ఆ రోజు ఆయన అలాంటి నిర్ణయం తీసుకోకపోతే 2020 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమై ఉండేదని పేర్కొన్నారు.

# వీధికుక్కల బెడదపై సుప్రీం కీలక ఆదేశాలు

**బబహిరంగ ప్రదేశాల్లో ఆహారం నిషేధం**

**నిర్దేశిత స్థలాల్లోనే ఆహార ఏర్పాట్లు**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 22:** వీధి కుక్కల బెడదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు వెలువరించింది. వీధులు లేదా బహిరంగ ప్రదేశాల్లో వీటికి ఆహారం అందించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. వీధి కుక్కలకు నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆహారం అందించాలని, ఇందుకోసం అధికారులు ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఆ ప్రాంతాల్లో మాత్రమే ఆహారం అందించాలని సూచిస్తూ నోటీసు బోర్డులు ఏర్పాటు-చేయాలని వెల్లడించింది. దీనిని ధిక్కరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. వీధి కుక్కల బెడదను తగ్గించే క్రమంలో సుప్రీం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ వీధుల్లో కుక్కలకు ఆహారం ఇవ్వకూడదని, ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నియంత్రణ లేకుండా ఆహారం ఇవ్వడం వల్ల అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటున్నాయని వచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకొని ఈ ఆదేశాలు జారీచేస్తున్నట్లు చెప్పింది. సామాన్య పౌరులు వీధుల్లో నడిచేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటువంటి పద్ధతికి స్వస్తి పలకాలని అభిప్రాయపడింది. దిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తరలించాలంటూ ఆగస్టు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. వీటి దాడులు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తంచేసిన ద్విసభ్య ధర్మాసనం దిల్లీలో అవి ఎక్కడా కనిపించడానికి వీల్లేదని, వీటిని షెల్టర్లకు తరలించాలని తీర్పు చెప్పింది. ఈ ఆదేశాలపై తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వి అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ఈసందర్భంగా రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంది. ఇందుకు సంబంధించి ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ ఎనిమిది వారాలకు వాయిదా వేసింది.



# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

**దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా**

**బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి**

**పాట్నా, ఆగస్ట్ 22:** అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ– పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# గణేశ వ్రత కథ మర్మం ఇదీ

ఎన్నో ఏళ్ళ నుంచి వినాయక చవితి రోజున మనం పూజ చేసుకొని, చివర్లో వ్రత కథలు వింటున్నాం. కానీ ఆ వ్రత కథలను సరిగ్గా అర్థం చేసుకోలేదేమో అనిపిస్తుంది. ఆ కథల్లో తెలుసుకోదగిన అంతరార్థాలు అనేకం ఉన్నాయి. ఆ విశేషాలన్నీ... లోతుగా పరిశీలించినప్పుడే తెలుస్తాయి.

గజుడు అనేవాడు ఒక రాక్షసుడు. అతను శివుడి కోసం తపస్సు చేశాడు. ఆ బేల శంకరుడు (అమాయకుడైనవాడు... బోళా శంకరుడు కాదు) ప్రత్యక్షమై... “ఏ వరం కావాలి?” అని అడిగాడు. అప్పుడు గజుడు తన రాక్షస బుద్ధితో “నువ్వు నా పొట్టలో లింగ రూపంలో ఉండిపోవాలి” అని కోరాడు. శివుడు సరేనని అలాగే ఉండిపోయాడు. పార్వతీదేవి తన భర్త జాడ గురించి విష్ణువును ఆశ్రయించింది. తన భర్తను తనకు ఇప్పించవలసిందిగా కోరింది. శ్రీహరి దేవతలందరినీ పిలిచి... తలొక వాద్యాన్నీ ఇచ్చాడు. ఒకరు వేణువు ఊదేవారుగా, మరొకరు మద్దెల మోగించేవారుగా, నందీశ్వరుణ్ణి నృత్యం చేసేవాడిగా... ఇలా వేషాలు వేయించాడు. గజుడు ఉండే నగరానికి వారిని తనతో పాటు తీసుకువెళ్ళి, నృత్య గీత వినోదాన్ని ప్రదర్శించాడు. గజుణ్ణి మెప్పించి... అతని ఉదరంలో ఉన్న శంకరుణ్ణి బయటకు తెచ్చుకున్నాడు. శంకరుడు కైలాసానికి వస్తూనే... తనను కైలాస ముఖద్వారం వద్ద నిరోధించిన వినాయకుడి శిరస్సును శూలంతో ఖండించాడు. దుఃఖించిన పార్వతికి ఆనందాన్ని కలిగిస్తూ... ఆ గజుడి శిరస్సుని తెచ్చి... శిరస్సులేని వినాయకుడికి అతికించాడు. ఆ కారణంగా... వినాయకుడి శిరస్సు గజాసురుడి శిరస్సే అవుతోంది కదా! దానికే మనం పూజ చేస్తున్నాం!




**ఎన్నెన్నో సందేహాలు...**

ఊరకే కథ విని అక్షతలను తలపైన ధరించడం కాదు, కథలో విశేషాన్ని గమనించాలి. గజుడు రాక్షసుడు. అతను తపస్సు చేస్తే... దేవతా విరోధి అయిన అతనికి శివుడు ప్రత్యక్షం కావడం దేనికి? పోనీ ప్రత్యక్షమైనా... తన ఉదరంలో ఆత్మ లింగరూపంలో ఉండిపోవాలని ఆ రాక్షసుడు కోరినంత మాత్రాన... దానికి అంగీకరించడం దేనికి? ‘లయం’ అనే బాధ్యతను నిర్వర్తించేవాడు శివుడు. మరి ఆ బాధ్యతను మరెవరికైనా అప్పగించాలి కదా! భార్యకు కూడా ఒక్క మాట చెప్పకుండా... ఎంతకాలం గజుడి ఉదరంలో ఉండాలని కనీసం అడగనక్కరలేదా? తనకు లయం అనే బాధ్యతను అప్పగించిన ఆది పరాశక్తికైనా చెప్పి, అనుమతి పొందనక్కరలేదా? పైగా... లోకాలన్నిటినీ పరిపాలించే పార్వతీదేవికి తన భర్త జాడ తెలియలేదా? విష్ణువును ఆశ్రయించి ఆయనను ఇప్పించవలసిందిగా ఎందుకు కోరాలి? సరే... విష్ణువు సుదర్శన చక్రాన్ని పంపి ఉంటే... గజరాజు తల తెగి, శంకరుడు బయటకు రాగలిగేవాడు కదా! దేవతలందరితోనూ శ్రీహరి విచిత్ర వేషాలు వేయించడం ఏమిటి? వాళ్ళతో తనూ వెళ్ళడం ఏమిటి? నృత్యోత్సవం ఏమిటి? ఇలా ఆలోచించే కొద్దీ అసంబద్ధంగా అనిపించడం లేదూ? ఈ కథను తరచి తరచి చూస్తే... లోపలి విషయం అర్థమవుతుంది.

**గజుడి తపశ్శక్తి...**

ఆ రాక్షసుడి పేరు గజుడు కాదు గ-జుడు. ‘గ’ అంటే గతించడం. ‘జ’ అంటే జన్మించడం. చాలామంది చావడం, పుట్టడం అనే జనన మరణ చక్రంలో పడిపోతూ ఉంటే... ఇతనికి తన జన్మను శాశ్వతం చేసుకోవాలని, పునర్జన్మ లేకుండా చేసుకోవాలని ఆలోచన కలిగింది. దాంతో అతను శంకరుడి గురించి తపస్సు చేశాడు. శంకరుడు అతని తపశ్శక్తి స్థాయిని గమనించాడు. తాను ప్రత్యక్షం అయి తీరాల్సినంత తపస్సు చేశాడని గుర్తించాడు. ఆయన పరమ ధర్మమూర్తి కాబట్టి... ఆత్మలింగ రూపంలో తన ఉదరంలో ఉండాలని గజుడు కోరగానే... అతని తపశ్శక్తి స్థాయి కారణంగా... తప్పనిసరి పరిస్థితుల్లో గజుడి ఉదరంలో ఉండిపోయాడు. శంకరుడు లింగరూపంలో తన ఉదరంలో ఉండిపోగానే... ఆ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకున్న గజుడు నిత్యం రుద్రాభిషేకాన్ని, మంత్ర సాధనను మరింత తీవ్ర నిష్ఠతో కొనసాగించాడు. పార్వతీదేవి ప్రార్థన మేరకు... ‘శంకరుడు ఎక్కడ ఉన్నాడా?’ అని శ్రీహరి దివ్య దృష్టితో గమనించి నివ్వెరపోయాడు. గజుడిది తాను సుదర్శనాన్ని పంపినా తల తెగిపడనంత తపశ్శక్తి అని తెలుసుకున్నాడు. అంతేకాదు... అంతకుముందు శంకరుణ్ణి మాత్రమే దర్శించగలిగే తపశ్శక్తి కాస్తా... శంకరుడు అతని ఉదరంలో ఉన్న సమయంలో చేసిన రుద్రాభిషేక, మంత్ర సాధనల కారణంగా దేవతలందరినీ దర్శించగలిగే స్థాయికి పెరిగిందని శ్రీహరి గ్రహించాడు. అందుకే దేవతలందరినీ వాద్యకారుల్ని చేశాడు.




జన్మలక్షణం ప్రకారం గజుడు అహంకారి. తమోగుణం ఉండేవాడు. కాబట్టి అతణ్ణి ఎదిరించి, భయపెట్టడం వల్ల ప్రయోజనం ఉండదని, అతణ్ణి ఆనందపరచి, ఆ ఆనంద సమయంలో శంకరుణ్ణి బయటకు రప్పించాలని ప్రణాళిక వేశాడు. దేవతలందరూ అత్యద్భుతంగా నృత్య గీత వాద్య వినోదాల్ని ప్రదర్శించగానే... ఆ ఆనందంలో ఒళ్ళు మరచిన గజుడు ఏ వరం కావాలని అడిగాడు. విష్ణువు కోరాడు. ఆ తరువాత నందీశ్వరుడు తన కొమ్ములతో గజుడి ఉదరాన్ని చీల్చి... శంకరుణ్ణి బయటకు తెచ్చి, తన మీద ఎక్కించుకున్నాడు, కైలాసానికి చేర్చాడు. చివరకు గజుని తల వినాయకుడి ముఖం (గజముఖం) అయింది.

**ఆ భావన కలగాలి...**

శ్రీహరిని పార్వతి ఆశ్రయించడానికి కారణం... సృష్టి స్థితి లయాలనే మూడిటిలో స్థితి (దేవతా సమూహానికి ఏదైనా రక్షణ) విషయంలో ఇబ్బంది ఏర్పడితే... ఆశ్రయించాల్సింది శ్రీహరినే కాబట్టి! ఇక... కార్యాలయాల్లో అహంకారి, నిరంకుశుడు, పెద్దలతో బాగా పరిచయాలు ఉన్నవాడు మనకు అధికారిగా (అధిక=గొప్ప, అరి= శత్రువులా ప్రతిదానికీ ‘కాదు, కూడదు, కుదరదు’ అంటూ ఉండేవాడు) ఉంటే అతణ్ణి తోవలోకి తెచ్చుకొనే విధానాన్ని ఈ కథ చెబుతోంది. అతణ్ణి ఎదిరించి, బెదిరిస్తూ, లేఖలను పంపి, పై అధికారులకు చెప్పి ఏమాత్రమూ తోవలోకి తెచ్చుకోలేమట! అతణ్ణి విపరీతంగా ఆనందించేలా పొగిడి లేదా ఉబ్బిపోయేలా చేసి మాత్రమే కార్యసాధన చేసుకోగలమట! ఈ కథలో ఉన్న మరో అంతరార్థం ఇది. గజుడి తపశ్శక్తి ఎంతటిదంటే... తన ఉదరంలో ఉన్న శివలింగాన్ని ఆరాధిస్తున్న కారణంగా... గజాసురపురంలో ఉన్నవారందరికీ శివదర్శనంతోపాటు సర్వదేవతా దర్శనాన్ని కూడా చేయించగలిగాడు. కానీ అందరు దేవతల దర్శనం అయినప్పటికీ... అమ్మవారి దర్శనం మాత్రం అతనికి కాలేదు. ఎందుకంటే... శివారాధన వల్ల శివుడు వశుడు కావచ్చు, శ్రీహరితో సహా మొత్తం దేవతాగణం లొంగిపోవచ్చు. కానీ పార్వతీదేవి దర్శనానికి ఆ మాత్రపు తపస్సు సరిపోదు. ఎంతో చిక్కగా ఉండే చక్కటి కథ ఇది. వినాయకునికి నవరాత్రుల పేరిట ఉత్సవాలు చేస్తూ... తొమ్మిదిరోజుల పాటు తొమ్మిది రహస్యాలు తెలుసుకోవాలనేది పెద్దల మాట.

## స్మోకింగ్ చేయకపోయినా
# నోటి క్యాన్సర్ ముప్పు!
## ఎందుకో తెలుసా..?

‘క్యాన్సర్’ అన్న మాట వినగానే భయం కలగడం సహజం. శరీరానికి ఎన్నో రకాల క్యాన్సర్లు సోకే అవకాశమున్నప్పటికీ.. పొగాకు వల్లే ఎక్కువ మంది క్యాన్సర్ బారిన పడుతున్నారనే విషయాన్ని ప్రతి ఒక్కరూ వినే ఉంటారు. ప్రధానంగా పొగతాగడం (స్మోకింగ్), మద్యం సేవించడం లాంటి అలవాట్లకు దూరంగా ఉండాలని సూచిస్తుంటారు. ముఖ్యంగా నోటి క్యాన్సర్ అంటేనే, సిగరెట్, బీడి, గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులు గుర్తుకువస్తాయి. కానీ, తాజా అధ్యయనాలు ఒక షాకింగ్ నిజాన్ని వెల్లడించాయి. పొగాకు ఉత్పత్తులు వాడకపోయినప్పటికీ నోటి క్యాన్సర్ వచ్చే ప్రమాదముందనీ హెచ్చరిస్తున్నాయి. పొగాకు ఉపయోగించపోయినా క్యాన్సర్ రావడానికి ముఖ్య కారణాలివే..



స్మోకింగ్ చేయకపోయినా మిలీనియల్స్, జెన్ జీ నోటి క్యాన్సర్ ముప్పు అధికంగా ఎదుర్కొంటున్నారని తాజా పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఫ్రెండ్స్, కొలీగ్స్‌తో తరచూ మందుపార్టీల్లో పాల్గొనడమే ఇందుకు ప్రధాన కారణమని తెలుస్తోంది. . 2017లో ‘జర్నల్ ఆఫ్ ది నేషనల్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్’లో ఇచ్చిన నివేదికలోనూ ఇదే స్పష్టమైంది. మరిన్ని కారణాలు ఇవే..

**1. అధిక మద్యపానం**

పొగ తాగకపోయినా, మద్యం సేవించే వ్యక్తులకు నాలుక, నోటి క్యాన్సర్ ప్రమాదం ఎక్కువగా ఉన్నట్టు పరిశోధనలు చెబుతున్నాయి.

**2. హ్యూమన్ పాపిల్లోమా వైరస్**

HPV లైంగిక సంపర్కం వల్ల సంక్రమించే వైరస్. ముఖ్యంగా టైప్ 16, 18 బారిన పడిన వారికి నోటి క్యాన్సర్‌తో పాటు ఇతర రకాల క్యాన్సర్లకూ గురయ్యే అవకాశముందంటున్నారు వైద్యులు.

**3. నోటి పరిశుభ్రత లోపం**

బ్రషింగ్ సరిగా చేయకపోవడం, తరచూ డెంటల్ చెకప్ లేకపోవడం వంటివి ఇన్ఫెక్షన్లు, నోటి వ్యాధులకు దారితీస్తాయి. ఈ సమస్య నెమ్మదిగా అభివృద్ధి చెంది నోటిలో క్యాన్సర్ కారకాలను సృష్టించే ప్రమాదముందని పేర్కొంటున్నారు నిపుణులు.

**4.ఓరల్ లైకెన్ ప్లానస్**

ఈ వ్యాధి ద్వారా నోటిలో తెల్లటి మచ్చలు, శ్లేష్మ పొరలపై ప్రభావం పడుతుంది. ఇది నోటి క్యాన్సర్‌కు ముందస్తు సంకేతంగా పరిగణించబడుతుంది.

**5. తమలపాకు, వక్క నమలడం**

పొగాకు ఉత్పత్తులు వాడకపోయినా తమలపాకులు, అరెకా లేదా వక్కలు కలిపి తరచూ నమిలే అలవాటు ఉంటే ఓరల్ సబ్ మ్యూకస్ ఫైబ్రోసిస్, ల్యూకోప్లాకియా వంటి స్థితులకు దారితీస్తాయి. ఇవి పునరుత్పత్తి అవుతూ చివరికి క్యాన్సర్‌గా మారే ప్రమాదం ఉంది.

**6. జన్యుపరమైన కారకాలు**

Li-Fraumeni Syndrome వంటి అరుదైన జన్యుపరమైన పరిస్థితులు కూడా స్మోకింగ్ చేయని వ్యక్తుల్లోనూ నోటి క్యాన్సర్ రావడానికి కారణమవుతాయి.

**ముందస్తు జాగ్రత్తలు ఏమిటి?**

రోజుకు రెండు సార్లు బ్రష్ చేయాలి. డెంటల్ చెకప్‌ను నిర్లక్ష్యం చేయవద్దు.

మద్యం వాడకాన్ని నియంత్రించాలి. ఏదైనా శారీరక మార్పు (మచ్చలు, నొప్పులు) కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. HPV వ్యాక్సినేషన్‌పై అవగాహన కలిగి ఉండాలి.

# జర జాగ్రత్త..

ఒకపక్క వర్షాలు.. వరదలు.. దిగువ ప్రాంతాలు ముంపు.. ఇలా రకరకాల సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నారు. మరోపక్క చాప కింద నీరులా ఇంకో సమస్య వేగంగా వ్యాపిస్తుంది. అదేమిటో తెలుసా వైరల్ ఫీవర్స్ అవును. ఇవి దోమల వల్లనో, కలుషిత మంచినీటి వల్లనో, లేదా నిలిచి ఉన్న నీటి మీద వాలిన దోమలు, ఇలా రకరకాల కారణాల వల్ల అపరిశుభ్రత కలిగిన ఆహారం వలన వేగంగా వ్యాపిస్తున్నాయి. జ్వరాల రోగులతో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. అందరికీ అందుబాటులో వైద్యం ఉన్నా.. లేకున్నా వెంటనే ఉపశమనం ఎలా పొందాలి.. ఎలా ఈ జ్వరాల నుంచి తమను కాపాడుకోవాలి..

ఇలా వైరల్ ఫీవర్స్ వేగంగా వ్యాపిస్తున్న ఈ సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యం. వైద్య నిపుణుల సూచనల ప్రకారం

తాగునీరు: ఎల్లప్పుడూ మరిగించి చల్లార్చిన లేదా ఫిల్టర్ చేసిన నీటినే తాగాలి.

దోమల నివారణ: ఇంటి చుట్టూ నీరు నిల్వ ఉండనీయకుండా చూడాలి. దోమతెరలు, కాయిల్‌లు లేదా లిక్విడ్ వెపరైజర్లు ఉపయోగించాలి.

ఆహారం: వీధి భోజనాన్ని వీలైనంతవరకు నివారించాలి. ఇంట్లో తయారైన వేడి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి.

వ్యక్తిగత పరిశుభ్రత: చేతులు సబ్బుతో తరచుగా కడుక్కోవాలి. దగ్గు, తుమ్ము వచ్చినప్పుడు రుమాలు లేదా మాస్క్ ఉపయోగించాలి.

లక్షణాలు గమనిస్తే: అధిక జ్వరం, వణుకు, శరీర నొప్పులు, వాంతులు, కళ్ళు ఎర్రబడటం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా సమీప వైద్యుడిని సంప్రదించాలి.

ప్రజలు రోగాలు మనదరికి చేరకుండా జాగ్రత్తగా ఉంటే రోగాలు రాకుండా కాపాడుకోచ్చు..



# జలుబు త్వరగా తగ్గాలంటే

ఆఫీసులకు వెళ్ళేటప్పుడు, ఆఫీసుల నుండి ఇళ్ళకు వచ్చేటప్పుడు వర్షాలు సడెన్ గా దాడి చేస్తున్నాయి. దానివల్ల తడవకుండా గమ్యం చేరుకోవడం కష్టమే. కొద్దిగా తడిచినా, వెంటనే జలుబు పట్టేస్తుంది. జలుబు రావడానికి ఎక్కువ సమయం అక్కర్లేదు గానీ, తగ్గడానికి మాత్రం చాలా టైం తీసుకుంటుంది. అంత తేలికగా వదలదు. జలుబు రాకుండా, లేదా త్వరగా వదిలేందుకు కొన్ని జాగ్రత్తలు, చిట్కాలు పాటిస్తే త్వరగా ఉపశమనం పొందొచ్చు.

చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి, ఏ తిండి పదార్థాన్ని వస్తువులను తాకినా అదే చేత్తో ముక్కు తుడుచుకోవడం వల్ల జలుబు తీవ్రత అధికమవుతుంది. గుంపులలో, లేదా దుమ్ము, ధూళి వాతావరణం, లేదా ఏసీలో ఉండడం వల్ల కూడా జలుబు తీవ్రమవుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మామూలు నీళ్ళు, చల్లటి నీళ్ళ కంటే, గోరు వెచ్చని నీళ్లు తాగడం మంచిది. జలుబు వల్ల ఏర్పడిన గొంతు గరగర, చిరాకు కాస్త ఉపశమిస్తుంది.

ఏసీలో, లేదా చల్లని వాతావరణంలో తప్పనిసరిగా ఉండవలసి వస్తే మాస్క్ వాడడం మంచిది. దానివల్ల దగ్గు, తుమ్ము సమయంలో మనద్వారా జలుబు వ్యాప్తి తగ్గుతుంది. మనకు



కూడా ఆల్రెడీ ఉన్న జలుబుకి తోడు బయటి నుంచి వచ్చి నేరుగా ముక్కుపుటాల్లోకి వెళ్ళే గాలి తీవ్రత చిరాకు కలిగిస్తుంది. మనం ఉండే పరిసరాల్లో గాలి బాగా వచ్చేలా ఉండాలి. తలుపులు, కిటికీలు మూసేసీ, ఫ్యాన్లు ఆఫ్ చేసి ఉండొద్దు.

జ్వరం వచ్చినప్పటి లాగా నోరు చేదుగా ఉండకపోయినా, ఏదీ తినాలనిపించక, ఏది చూసినా వెగటుగా అనిపిస్తుంది జలుబు వల్ల. అందుకని, వేపుళ్ళు, జంక్ ఫుడ్ లాంటి వాటి జోలికి అస్సలు పోవద్దు. చక్కటి ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే తీసుకోవాలి. ఉదాహరణకు విటమిన్ సి (నారింజ, ఉసిరి), ప్రోటీన్లు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి. అన్నిటికన్న ముఖ్యమైనది, శరీరానికి తగినంత విశ్రాంతినివ్వాలి. అప్పుడే శరీరం వైరస్‌తో పోరాడటానికి శక్తి పొందుతుంది. అప్పుడప్పుడు వేడి ఆవిరి పీల్చడం ఉపశమనం కలిగిస్తుంది. వేడి నీటిలో కాస్త ఉప్పు వేసి గొంతులో దాకా పోనిచ్చి బయటికి వదిలేయాలి. దాని ద్వారా జలుబు వల్ల గొంతులో కలిగే అనీజీనెస్ తగ్గుతుంది.

**చల్లటి పదార్థాలు, ఐస్ క్రీమ్, గ్యాస్ డ్రింక్స్ జోలికి అస్సలు పోవద్దు**

త్వరగా జలుబు తగ్గాలని చాలామంది చేసే పెద్ద పొరపాటు, యాంటి బయాటిక్స్ వాడడం. దాని ద్వారా తాత్కాలిక ఉపశమనం కలిగించినా, తరచుగా యాంటి బయాటిక్స్ వాడడం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు కలుగుతాయో చెప్పలేం. అందువల్ల డాక్టర్ సలహా లేకుండా యాంటీబయోటిక్స్ వాడకూడదు.

# రోహిత్ జట్టు గురించి చాలా శ్రద్ధ వహిస్తాడు




## జట్టుకు ఏది ముఖ్యమో అతనికి చాలా స్పష్టత ఉంది


### భారత మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్

టీం ఇండియా స్టార్ ఆటగాడు రోహిత్ శర్మ టీ20, టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అయ్యాడు. దీని కారణంగా, అతను ఇకపై ఒకే ఫార్మాట్‌లో, అంటే వన్డేలో మాత్రమే ఆడుతున్నట్లు కనిపిస్తుంది. ఈ ఫార్మాట్ కెప్టెన్సీ కూడా అతనికి దగ్గరగా ఉంది. కానీ ప్రస్తుతం, రోహిత్ వన్డే క్రికెట్ నుండి రిటైర్ కావాల్సి వస్తుందని నివేదికలు వస్తున్నాయి. దాంతో వన్డేల్లో కూడా కొత్త కెప్టెన్ అన్వేషణలో బీసీసీఐ పడింది. శ్రేయస్ అయ్యర్‌ను వన్డే కెప్టెన్ అంటూ పేర్కొంటున్నారు. ఈ చర్చ సందర్భంగా, భారత లెజెండ్ రోహిత్ శర్మ కెప్టెన్సీపై పెద్ద ప్రకటన చేశాడు. దీని కారణంగా, ఇప్పుడు రోహిత్ శర్మ 2027 వన్డే ప్రపంచ కప్ వరకు కొనసాగుతారని చర్చ జరుగుతోంది.

నిజానికి, ఈ లెజెండ్ మరెవరో కాదు, భారత మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్. రోహిత్ శర్మతో కలిసి పనిచేసిన తన అనుభవాన్ని రాహుల్ ద్రవిడ్ పంచుకున్నారు. ఆర్ అశ్విన్ యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ, రాహుల్ ద్రవిడ్ మాట్లాడుతూ, 'ఇది నిజంగా చాలా బాగుంది. అన్నింటికంటే ముందు, రోహిత్ జట్టు గురించి చాలా శ్రద్ధ వహిస్తాడని నేను ఎప్పుడూ భావించాను. మొదటి రోజు నుండి, జట్టును ఎలా నడపాలి మరియు అతనికి ఏది ముఖ్యమో అతనికి చాలా స్పష్టంగా ఉంది. కెప్టెన్ మరియు కోచ్ మధ్య ఏదైనా సంబంధంలో, ముఖ్యంగా నేను కోచ్ చేసే విధానంలో ఇది చాలా ముఖ్యం.జట్టు కెప్టెన్‌దేనని మరియు అతని మార్గంలో నడపబడాలని రాహుల్ ద్రవిడ్ నమ్ముతాడు. అతను ఇలా అన్నాడు, "జట్టు కెప్టెన్‌దేనని నేను ఎప్పుడూ నమ్ముతాను. నేను ఒక ఆటగాడిని మరియు కెప్టెన్‌ని కూడా కానీ కెప్టెన్ అతను వెళ్లాలనుకునే దిశలో నడిపించాలి. మీరు అతనికి మద్దతు ఇవ్వాలి మరియు ఇందులో అతనికి సహాయం చేయాలి."రోహిత్ 2007లో అంతర్జాతీయంగా అరంగేట్రం చేసి 2021లో రెగ్యులర్ కెప్టెన్ అయ్యాడు. రోహిత్ తన అనుభవం నుండి చాలా ప్రయోజనం పొందాడని ద్రవిడ్ నమ్ముతాడు. ముఖ్యమైన విషయాలను అర్థం చేసుకోవడానికి కెప్టెన్‌కు మీరు సహాయం చేయాలి. కానీ రోహిత్ విషయంలో, అతను జట్టు నుండి ఏమి కోరుకుంటున్నాడో, అతను ఎలాంటి వాతావరణాన్ని కోరుకుంటున్నాడో, అతను ఎలాంటి వాతావరణాన్ని కోరుకుంటున్నాడో, అతను ఎలా నిర్వహించాలనుకుంటున్నాడో అతనికి చాలా స్పష్టంగా ఉందని నేను భావించాను. "అతనికి సంవత్సరాల అనుభవం ఉంది మరియు అది సహాయపడింది" అని రాహుల్ ద్రవిడ్ అన్నారు. ఇంతలో, రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి రాహుల్ ద్రవిడ్ మాట్లాడుతున్న వైపు ఏమిటంటే, ఏక్తా ఖచ్చితంగా వన్డే కెప్టెన్‌గా ఉంటాడు. సెలెక్టర్లు కూడా ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తారు. 2021 చివరిలో రాహుల్ ద్రవిడ్ భారత జట్టుకు ప్రధాన కోచ్ అయ్యాడు. ఆ సమయంలో, రోహిత్ శర్మకు వన్డే మరియు టి 20 జట్ల కెప్టెన్సీ కూడా ఇవ్వబడింది. కొన్ని నెలల తర్వాత, రోహిత్ టెస్ట్ జట్టుకు కూడా కెప్టెన్ అయ్యాడు. రాహుల్ ద్రవిడ్ మరియు రోహిత్ శర్మ జంట 2024లో 11 సంవత్సరాల తర్వాత భారతదేశానికి ఐసిసి ట్రోఫీని తెచ్చిపెట్టింది. భారతదేశం దక్షిణాఫ్రికాను ఓడించి టి 20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ప్రపంచ కప్ తర్వాత ద్రవిడ్ పదవీకాలం ముగిసింది.

# పాక్‌తో ఆడితే తప్పేంటి..?

## అభిమానులపై సునీల్ గవాస్కర్ ఆగ్రహం



ఆసియా కప్ 2025లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌పై ఆటగాళ్లను విమర్శిస్తున్న వారిపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్రంగా స్పందించారు. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో జరగనుంది. భారత్ తమ తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో, ఆ తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో ఆడనుంది. గవాస్కర్ మాట్లాడుతూ, "ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, ఆటగాళ్లను ఎందుకు విమర్శించాలి లేదా వ్యాఖ్యలు చేయాలి? ఆటగాళ్లు బీసీసీఐతో ఒప్పందం కలిగి ఉన్నారు. భారత ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తారు. అన్నీ వారి చేతిలోనే ఉన్నాయి," అని అన్నారు. ఆటగాళ్లు ఈ విషయంలో నిస్సహాయంగా ఉన్నారని, వారు ఆసియా కప్ కోసం ఎంపికైనందున, ప్రభుత్వం ఆడమని చెబితే ఆడతారని, లేకపోతే బీసీసీఐ సూచనల మేరకు వ్యవహరిస్తారని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లపై ఇటీవల జరిగిన భారత్-పాకిస్థాన్ ద్వైపాక్షిక సంబంధాల తీవ్రత వల్ల వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో, గవాస్కర్ ఆటగాళ్లను రక్షిస్తూ, వారు కేవలం బీసీసీఐ, ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తారని, వారిపై విమర్శలు సరికాదని పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విభజించబడ్డాయి, భారత్ మరియు పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ మ్యాచ్‌లు క్రికెట్ అభిమానుల్లో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే పోరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. భారత్, పాకిస్తాన్, ఒమన్, యూఏఈ జట్లు గ్రూప్ 'ఎ'లో ఉండగా.. అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, హాంకాంగ్ జట్లు గ్రూప్ 'బి'లో ఉన్నాయి. గ్రూప్ దశ అనంతరం రెండు గ్రూపుల్లోనూ టాప్ 2లో నిలిచిన నాలుగు జట్లు సూపర్ 4కు చేరుకుంటాయి. ఇక సూపర్ 4లో ప్రతి జట్టు కూడా మిగిలిన 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. టాప్ 2లో నిలిచిన రెండు జట్లు ఫైనల్స్‌కు చేరుకుంటాయి. ఫైనల్ పోరు సెప్టెంబర్ 28న జరుగుంది.అన్నీ అనుకున్నట్లు జరిగితే భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య హ్యాట్రిక్ మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. సెప్టెంబర్ 14న గ్రూప్ దశలో ఒక మ్యాచ్ జరగనుంది. సూపర్ 4కు భారత్, పాకిస్తాన్ క్వాలిఫై అయితే అక్కడ మరోసారి ఇరు జట్లు తలపడనున్నాయి. ఇక ఫైనల్స్ కు చేరితే.. మరోసారి టైటిల్ పోరు మ్యాచ్‌లోనూ భారత్,పాక్ సమరం జరిగే అవకాశం ఉంటుంది.

# ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ మూడుసార్లు తలపడే అవకాశం










ఆసియా కప్ సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి కొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఆసియా కప్ కోసం భారత్ కూడా టీమ్ ఇండియాను ప్రకటించింది. అయితే ఈసారి భారత్, పాకిస్తాన్ మధ్య అతిపెద్ద మ్యాచ్ చూడవచ్చు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఇది మొదటి క్రికెట్ మ్యాచ్. ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు మూడుసార్లు తలపడే అవకాశం ఉంది. ఆసియా కప్‌లో టీమ్ ఇండియా తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 10న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జట్టుతో ఆడనుంది. అదే సమయంలో పాకిస్తాన్ తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 12న ఒమాన్‌తో ఆడనుంది. అయితే, సెప్టెంబర్ 14న జరిగే మ్యాచ్‌పై అందరి దృష్టి ఉంటుంది, ఎందుకంటే ఈ రోజున భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత మొదటి క్రికెట్ మ్యాచ్ ఇది. ఈ మ్యాచ్ దుబాయ్ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. భారత కాలమానం ప్రకారం, భారత్-పాక్ మధ్య ఈ మ్యాచ్ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఆసియా కప్‌లో జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ Aలో భారత్, పాకిస్తాన్, ఒమన్, యూఏఈ ఉన్నాయి. గ్రూప్ Bలో ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, హాంకాంగ్ చైనా ఉన్నాయి. ఈ రెండు గ్రూపుల నుంచి 2-2 జట్లు సూపర్ 4కి చేరుకుంటాయి. గ్రూప్ A నుంచి భారత్, పాకిస్తాన్ అర్హత సాధిస్తే, సూపర్-4లో మరోసారి రెండు జట్ల మధ్య పోటీని చూడవచ్చు. భారత్, పాకిస్తాన్ మధ్య ఈ మ్యాచ్ దుబాయ్ లేదా అబుదాబిలో ఆడవచ్చు, ఇది భారత కాలమానం ప్రకారం సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.సూపర్-4లో మెరుగైన ప్రదర్శన తర్వాత, ఫైనల్‌కు భారత్, పాకిస్తాన్ జట్లు అర్హత సాధిస్తే, ఆసియా కప్ 2025లోనే ఈ రెండు జట్ల మధ్య మూడోసారి పోటీని చూడవచ్చు. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 28న దుబాయ్‌లో జరుగుతుంది. భారత కాలమానం ప్రకారం ఈ ఫైనల్ మ్యాచ్ కూడా సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

**ఆసియా కప్ కోసం భారత జట్టు**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివం దూబే, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా మరియు రింకు సింగ్.

**ఆసియా కప్ కోసం పాకిస్తాన్ జట్టు**

సల్మాన్ ఆగా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారిస్ (వికెట్ కీపర్), హారిస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీం, సాహిబ్‌జాదా ఫర్హాన్, సామ్ అయూబ్, సల్మాన్ మిర్జా, షాహీన్ అఫ్రిది మరియు సుఫియాన్ ముఖీమ్.

# ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు ఐపీఎల్‌పై ప్రభావం చూపుతుందా?




లోక్‌సభలో 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు' ఆమోదం పొందింది. ఇది ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లను పూర్తిగా క్లోజ్ చేయవచ్చు. ఈ ఆన్‌లైన్ గేమ్స్ భారతీయ క్రికెట్‌లో చాలా ప్రజాదరణ పొందింది. అయితే ప్రజలను ఆర్థికంగా దెబ్బతీస్తున్న గేమ్‌లు, బెట్టింగ్ యాప్‌లను పూర్తిగా నిషేధించనున్నారు. ఈ-స్పోర్ట్స్, సోషల్ గేమ్‌లకు అనుమతి లభించింది, కానీ బెట్టింగ్‌కు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంటారు. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు లక్ష్యం డిజిటల్ గేమింగ్ రంగానికి చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేయడం. ఆటగాళ్ల ఆర్థిక ప్రయోజనాలు కాపాడటం. క్రీడా ప్రపంచానికి చెందిన నిపుణులు దీని ఫలితాలపై సందేహం వ్యక్తం చేశారు. భారతదేశంలో క్రికెట్ చాలా ప్రసిద్ధి చెందిందని, భారత క్రికెట్, దాని సంస్థలకు స్పాన్సర్‌లకు లోటు ఉండదని నివేదికలు చెబుతున్నాయి. ఈ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కారణం వ్యక్తిగత ఫాంటసీ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లను స్పాన్సర్ చేయడానికి అనుమతి లేకపోవడం పెద్ద దెబ్బగా చెబుతున్నారు. నివేదికలో, డబ్బును చెల్లించే ఏదైనా ఫాంటసీ గేమ్ అప్లికేషన్ ప్రకటనను మనం చూడగలమా? ఆటగాడికి ఇలాంటి ప్రకటన కోసం డబ్బు లభించినట్లయితే, డబ్బు చెల్లించి ఆడే గేమ్‌లను ప్రమోట్ చేస్తారా? అనేది అనుమానంగా ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ అధికారిక ఫాంటసీ స్పోర్ట్స్ భాగస్వామి 'డ్రీమ్11', ఇది ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్ 'మై 11 సర్కిల్'తో కొత్త ఒప్పందం కుదుర్చుకుంది. భారత క్రికెట్ జట్టు టైటిల్ స్పాన్సర్‌ను డ్రీమ్11 దాదాపు 44 మిలియన్ డాలర్లు (సుమారు 358 కోట్ల రూపాయలు)కి తీసుకుంది. అదే సమయంలో, ఐపీఎల్ ఫాంటసీ గేమింగ్ హక్కులను 'మై 11సర్కిల్'5 సంవత్సరాలకు 628 కోట్ల రూపాయలకు (సుమారు 125 కోట్ల రూపాయలు) కొనుగోలు చేసింది. దీనితో పాటు, భారతదేశంలోని టాప్ క్రికెటర్లు (మాజీ క్రికెటర్లు, ప్రస్తుతం ఆడుతున్న క్రికెటర్లు) కూడా గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లతో వ్యక్తిగత ఒప్పందాలు చేసుకున్నారు.ఆన్‌లైన్ మనీ గేమింగ్‌ను అందించడం లేదా వాటిని సులభతరం చేయడంపై 3 సంవత్సరాల జైలు లేదా 1 కోటి రూపాయల జరిమానా విధించవచ్చు. ఇందులో ఈ-స్పోర్ట్స్, సోషల్ గేమ్‌లపై నిషేధం లేదు. అయితే, ఇందులో ఎలాంటి డబ్బు లావాదేవీలు ఉండకూడదు. యువత భద్రత, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దీన్ని తీసుకువచ్చామని ప్రభుత్వం తెలిపింది.

# సొంతగడ్డపై ఆస్ట్రేలియాకు ఘోర పరాభావం

## మూడు వన్డేల సిరీస్ 2-0తో కోల్పోయిన ఆసీస్

## 84 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఘనవిజయం



సొంతగడ్డపై ఆస్ట్రేలియా జట్టుకు ఘోర పరాభావం ఎదురైంది. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో ఆసీస్ కోల్పోయింది. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో సౌతాఫ్రికా 84 పరుగుల తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసింది. బ్యాటింగ్‌లో మాథ్యూ బ్రిట్జ్‌కే, ట్రిస్టన్ స్టబ్స్ రాణించగా.. బౌలింగ్‌లో లుంగి ఎంగిడి ఆసీస్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 49.1 ఓవర్లలో 277 పరుగులు చేసింది. మాథ్యూ బ్రీట్జ్‌కే(78 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 88), ట్రిస్టన్ స్టబ్స్(87 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 74)హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఆడమ్ జంపా(3/63) మూడు వికెట్లు తీయగా.. నాథన్ ఎల్లిస్(2/46), మార్నస్ లబుషేన్(2/19) రెండేసి వికెట్లు పడగొట్టారు. జోష్ హాజెల్ వుడ్ ఓ వికెట్ తీసాడు. అనంతరం ఆస్ట్రేలియా 37.4 ఓవర్లలో 193 పరుగులకే ఆలౌటైంది. జోష్ ఇంగ్లిస్(74 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 87) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగిడి(5/42) ఐదు వికెట్లు తీయగా.. నంద్రే బర్గర్(2/23), సేనరన్ ముత్తుసామీ(2/30) రెండేసి వికెట్లు పడగొట్టారు. తొలి వన్డేలోనూ ఆసీస్ 84 పరుగులతో చిత్తయ్యింది. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ ఆస్ట్రేలియా బ్యాటర్లు విఫలమయ్యారు. ఇరు జట్ల మధ్య మూడో వన్డే ఆదివారం జరగనుంది.



# బాలయ్య ఎనర్జీకి ఫిదా అవ్వాల్సిందే

## అఖండ-2 విలన్ ఆది పినిశెట్టి

నందమూరి బాలకృష్ణను చూసినవాళ్లెవరైనా ఆయన ఎనర్జీకి ఫిదా అయిపోవాల్సిందే. తాజాగా టాలెంటెడ్ యాక్టర్ ఆది పినిశెట్టి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. బాలయ్యతో కలిసి నటించడం ఓ ప్రత్యేక అనుభవంగా మిగిలిందని చెబుతూ, బాలకృష్ణ గారు ఒక వ్యక్తి కాదు... ఓ శక్తి. ఆయన ఒరిజినల్ గా స్క్రీన్ మీద కనిపించేలా నిజ జీవితంలోనూ పవర్ హౌస్ లాంటి వ్యక్తిత్వం కలవారు అంటూ పొగడ్తల వర్షం కురిపించారు. తెలుగులో మోస్ట్ అవైటెడ్ మూవీగా వస్తున్న అఖండ 2 కోసం బాలయ్య–బోయపాటి శ్రీను మళ్లీ కలిశారు. ఈ సినిమాలో ఆది పినిశెట్టి విలన్ పాత్రలో కనిపించనున్నాడు. ఈ విషయమై ఓ ఇంటర్వ్యూలో స్పందించిన ఆయన, బాలయ్య గారి పనితీరు, కష్టపడే తత్వం చాలా మందికి స్ఫూర్తిదాయకం. స్క్రీన్ పైనా, ఆఫ్ స్క్రీన్ పైనా ఆయన ఎనర్జీ అసాధారణం అన్నారు. బోయపాటి శ్రీను దర్శకత్వ శైలిపై ఆది ప్రశంసలు కురిపిస్తూ, ఆయన డైరెక్షన్‌లో ఓ మ్యాజిక్ ఉంటుంది. బాలయ్య– బోయపాటి కాంబినేషన్ అంటేనే ఆడియన్స్‌లో భారీ అంచనాలు ఉంటాయి. అలాంటి సినిమా లో నాకూ ఛాన్స్ రావడం అదృష్టంగా భావిస్తున్నాను' అన్నారు. గతంలోనూ బోయపాటి దర్శకత్వంలో పనిచేసిన అనుభవం ఉందని, ఈ సారి మరింత బలమైన పాత్ర దక్కిందని వెల్లడించారు ఆది. తనకు విలన్ పాత్రల్లో నటించడంపై ఉన్న ఆసక్తిని వెల్లడించిన ఆది, విలన్ క్యారెక్టర్లకు ఎలాంటి పరిమితులు ఉండవు. అవి నటనకు విశేషమైన అవకాశాలు కలిగిస్తాయి. మంచివాడు కాదు, చెడ్డవాడు కాదు, మిడిల్‌లో ఉండే పాత్రలే ఎక్కువ బలాన్నిస్తాయి. అందుకే విలన్ పాత్రలు నాకు ఎక్కువ ఇష్టంగా ఉంటాయి అని అన్నారు. ఇక అఖండ 2 సినిమాను సెప్టెంబర్ 25న విడుదల చేయాలని మొదట భావించగా, పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం వల్ల సినిమా వాయిదా పడే అవకాశం ఉందని ఫిలింనగర్ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. ప్రగ్యా జైస్వాల్, సంయుక్త మీనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీతం అందిస్తున్నారు.



# మన శంకర వరప్రసాద్ టైటిల్ ఖరారు

## వెంకటేశ్ వాయిస్‌తో విడుదల

మెగా157 । మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు 2025 పుట్టినరోజు మరపురాని వేడుకగా మారబోతోంది. ఫ్యాన్స్ ఆశించినట్లుగానే క్రేజీ అప్‌డేట్స్ వరుసబెట్టి వచ్చేస్తున్నాయి. మెగా అభిమానులు మాత్రమే కాదు, సినీ ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిరంజీవి - అనిల్ రావిపూడి సినిమా -టైటిల్, గ్లింప్స్ ఎట్టకేలకి విడుదలైంది.చిరంజీవి -అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా -టైటిల్‌ను అధికారికంగా ఖరారు చేశారు. 'మన శంకర వరప్రసాద్ గారు అనే -టైటిల్ కొద్ది రోజులుగా ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతుండగా, అదే -టైటిల్‌ని అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ -టైటిల్‌ను విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్‌తో అందించడం స్పెషల్ హైలైట్. చిరంజీవి, వెంకటేష్ మధ్య మంచి స్నేహబంధం ఉండటంతో, ఈ ప్రాజెక్ట్‌లో వెంకీ కీలక పాత్రలో కనిపించనున్నారు. గ్లింప్స్ లో చిరంజీవి సూట్ ధరించి సిగరెట్ తాగుకుంటూ అలా వస్తుండడం చూసి ఫ్యాన్స్ ఆనందం అంతా ఇంతా కాదు. చివరిలో గుర్రం పట్టుకొని నడుచుకుంటూ వచ్చే షాట్ కూడా అదిరిపోయింది. ఇక మన శంకర వర ప్రసాద్ గారు పండక్కి వస్తున్నారు అంటూ వెంకీ చెప్పడం మరో హైలైట్ అయింది. ఈ సినిమా 2026 సంక్రాంతికి థియేటర్లలోకి రాబోతోంది. గతంలో అనిల్ - వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 వంటి హిట్ కామెడీ ఎంటర్-టైనర్లు సంక్రాంతికి రిలీజై ఘన విజయం సాధించిన నేపథ్యం చూస్తే, ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ కావొచ్చన్న అంచనాలు బలపడుతున్నాయి. చిరంజీవి నటిస్తున్న ఫ్యాంటసీ డ్రామా 'విశ్వంభర' నుంచి గ్లింప్స్ ఇప్పటికే రిలీజ్ కాగా, ఇది అలరించింది. ఈ చిత్రం 2026 వేసవిలో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది. ఇక ఈ రోజు సాయంత్రం చిరంజీవి - బాబీ కొల్లి కాంబోలో మరో కొత్త సినిమా అనౌన్స్‌మెంట్ ఉంటు-ంది. 'వాల్తేరు వీరయ్య' తరహాలోనే మాస్ మజా ఉన్న సినిమా ఉండబోతుందని సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించనుంది.



# అనుష్క.. భలే ఛాన్సులే



తెలుగులో హీరోలతో సమానంగా స్టార్ ఇమేజ్, మార్కెట్ సంపాదించిన కథానాయికల్లో అనుష్క ఒకరు. అరుంధతి, రుద్రమదేవి, భాగమతి లాంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో ఆమె రేపిన సంచలనాల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఐతే 'బాహుబలి' తర్వాత అనుష్క ఇంతకుముందులా రెగ్యులర్‌గా సినిమాలు చేయట్లేదు. కొన్నేళ్ల గ్యాప్ తర్వాత 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో పలకరించిన ఆమెకు మంచి విజయమే దక్కింది. కానీ మళ్లీ గ్యాప్ తప్పలేదు. ఇప్పుడు ఆమె నుంచి 'ఘాటి' అనే ఇంటెన్స్ మూవీ రాబోతోంది. విలక్షణ దర్శకుడు క్రిష్ డైరెక్ట్ చేసిన చిత్రమిది. ఈ సినిమా ఎప్పుడో రావాల్సింది. ఆలస్యమై సెప్టెంబరు 5న ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది. ఐతే కొంచెం లేటైనప్పటికీ.. ఈ సినిమాకు మంచి టైమింగే కుదిరింది. 'మిరాయ్' లాంటి క్రేజీ మూవీతో పోటీ పడాల్సిన సినిమాకు కాస్తా సోలో డేట్ ఖరారైంది. సెప్టెంబరు 5కే అనుకున్న 'మిరాయ్' వాయిదా పడిపోయింది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నా.. ఈ సినిమా పోటీ నుంచి తప్పుకుందన్నది స్పష్టం. ముందు వారం రావాల్సిన మాస్ రాజా రవితేజ చిత్రం 'మాస్ జాతర' కూడా వాయిదా పడింది. ఇండిపెండెన్స్ డే వీకెండ్ చిత్రాలు వార్–2, కూలీ ఆల్రెడీ డౌన్ అయిపోయాయి. 'ఘాటి' వచ్చే సమయానికి బాక్సాఫీస్ ఖాళీగా ఉంటుంది. ఇంత అనుకూల వాతావరణం 'ఘాటి'కి బాగా ప్లస్ అవుతుందనడంలో సందేహం లేదు. ట్రైలర్ చూస్తే 'ఘాటి' బలమైన కంటెంట్ ఉన్న సినిమాలాగే కనిపిస్తోంది. క్రిష్ దర్శకత్వ ప్రతిభకు, అనుష్క స్టార్ పవర్ తోడైతే.. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర అద్భుతాలు చేయడానికి అవకాశముంది. మరి ఈ గోల్డెన్ ఛాన్స్‌ను 'ఘాటి' ఎంతమేర ఉపయోగించుకుంటుందో చూడాలి.

# సమంతతో 200 కోట్ల ఎక్స్ పెరిమెంట్..?

సౌత్ స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్యనే తన 15 ఏళ్ల సినీ వసంతాలను పూర్తి చేసుకుంది. ఇన్నేళ్ల జర్నీలో సమంత ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ఇలా వచ్చి అలా కనుమరుగయ్యే హీరోయిన్స్ ఉన్న ఈ టైం లో ఏమాయ చేసావే సినిమాతో పరిచయమై తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకుంది అమ్మడు. కెరీర్ లో స్టార్ క్రేజ్ ని త్వరగానే అందుకుంది సమంత. తొలి సినిమా హిట్ ఆ తర్వాత రాజమౌళి దృష్టిలో పడి ఈగ ఛాన్స్ రావడం. అది కూడా సూపర్ హిట్ అవ్వడం మహేష్, ఎన్ టీ ఆర్ ఇలా స్టార్స్ తో నటించడంతో అమ్మడి రేంజ్ మరింత పెరిగింది. తెలుగులో స్టార్ అయిన సమంత అటు తమిళ్ లో కూడా అదే రేంజ్ ఫాం కొనసాగించింది. అక్కడ కూడా స్టార్స్ తో కలిసి జత కట్టి సత్తా చాటింది సమంత. ఐతే ప్రతి హీరోయిన్ కి కెరీర్ లో కొంత బ్యాడ్ టైం నడుస్తుంది. ఆ టైం ని కూడా చాలా సమర్ధవంతంగా ఫేస్ చేసింది సమంత. ఇక పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ లో ఇబ్బందులు ఆమెను మరింత వెనక్కి నెట్టాయి. మయోసైటిస్ వల్ల సమంత దాదాపు రెండేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేసిన సమంత ఆ తర్వాత మరో సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆఫ్టర్ లాంగ్ టైం సమంత శుభం సినిమాలో క్యామియో రోల్ చేసింది. ఐతే అది కూడా తన సొంత ప్రొడక్షన్ లో సినిమా కాబట్టే ఆ మూవీలో నటించింది. సమంత ఎప్పుడు వెనకపడ్డా కూడా దానికి డబుల్ ఫోర్స్ తో మళ్లీ ముందుకొస్తుంది. ఈమధ్యనే సిటాడెల్ సీరీస్ తో బాలీవుడ్ ఆడియన్స్ ని అలరించిన సమంత. నెక్స్ట్ రాజ్ అండ్ డీకే చేస్తున్న 200 కోట్ల ప్రాజెక్ట్ లో నటిస్తుందని తెలుస్తుంది. రాజ్ అండ్ డీకే తో సమంత కాంబినేషన్ లో ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సీరీస్ లు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆ దర్శక ద్వయం నెక్స్ట్ రక్త్ బ్రహ్మాండ్ అంటూ ఒక సీరీస్ ని చేస్తున్నారు. నెట్ ఫ్లిక్స్ నిర్మిస్తున్న ఈ వెబ్ సీరీస్ 200 కోట్ల బడ్జెట్ తో భారీగా ఉండబోతుందట. ఇందులో సమంత లీడ్ రోల్ లో నటిస్తుంది. సమంతతో అంత బడ్జెట్ తో సీరీస్ అంటే రిస్క్ అనే చెప్పొచ్చు. కానీ సబ్జెక్ట్ మీద ఉన్న కాన్ ఫిడెన్స్ తో ముందుకెళ్తున్నారట. త్వరలోనే ఈ సీరీస్ కు సంబంధించిన అప్డేట్ బయటకు వస్తుంది. సమంత తెలుగు సినిమాలు చేయకపోవడంతో ఆమె తెలుగు ఫ్యాన్స్ కాస్త అప్సెట్ లో ఉన్నా కూడా అమ్మడు బాలీవుడ్ లో చేస్తున్న సినిమాల పట్ల సంతృప్తిగా ఉన్నారు..

# సరదాగా సాగిన... పరదా మూవీ

చాలా రోజుల తర్వాత తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చిన మరో నాయికా ప్రధానమైన చిత్రం 'పరదా' . కమర్షియల్ సినిమాల్లో సగటు– హీరోయిన్‌గా, పక్కింటి అమ్మాయిగానే కనిపించిన అనుపమ పరమేశ్వరన్ ఇందులో ప్రధాన పాత్రధారి. యువ దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.

పడతి అనే ఓ కల్పితమైన ఊరు నేపథ్యంలో సాగే కథ ఇది. అక్కడ ప్రతి యువతీ పరదా కప్పుకొనే తిరగాలనేది ఆచారం. పరదా తీసినట్టు– రుజువైతే మాత్రం గ్రామ దేవత జ్వాలమ్మ ముందు ఆత్మార్పణ చేసుకోవాల్సి ఉంటుంది. అనాదిగా వస్తున్న ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్న ఊరి యువతి సుబ్బు (అనుపమ పరమేశ్వరన్) ఊహించని రీతిలో చిక్కుల్లో పడుతుంది. పరదా లేని ఆమె ఫొటో బయటకి రావడమే అందుకు కారణం. తాను ఆచారాన్ని తప్పలేదని వేడుకున్నా... ఆత్మార్పణ చేసుకోవాల్సిందే అని ఊరి ప్రజలు తీర్మానం చేస్తారు. ఒక పక్క తాను మనసిచ్చిన రాజేశ్ (రాగ్ మయూర్)తో నిశ్చితార్థానికి సిద్ధం అవుతుండగానే ఇదంతా జరుగుతుంది. ఆచారం ప్రకారం ప్రాణాలైనా వదలాలి, లేదంటే తప్పు చేయలేదనైనా నిరూపించుకోవాలని కోరతారు ఊరి ప్రజలు. దాంతో సుబ్బు తాను తప్పు చేయలేదని నిరూపించుకోవడం కోసం ధర్మశాలకి పయనం కావాల్సి వస్తుంది. ఆ ప్రయాణం ఎలా సాగింది? తనకి తోడుగా నిలిచిన రత్న (సంగీ), అమిష్ట (దర్శన రాజేంద్రన్) ఎవరు? ఇంతకీ పరదా లేని సుబ్బు ఫొటో ఎలా బయటికొచ్చింది? పడతి అనే ఊరు అనుసరిస్తున్న కఠినమైన ఆ కట్టుబాటు– వెనక చరిత్ర ఏమిటి?సుబ్బు తాను తప్పు చేయలేదని నిరూపించుకుందా లేదా అన్నకథలో సాగిందీ సినిమా. అప్పుడప్పుడూ కొత్త కథలు అరుదుగా వస్తుంటాయి. చాలా రోజుల తర్వాత తెలుగు తెరపైకి వచ్చిన ఓ కొత్త కథ... 'పరదా'. హీరో, హీరోయిన్, కమర్షియాలిటీ–... తరహా లెక్కల్ని పట్టించుకోకుండా చేసిన ఓ సాహసోపేతమైన ప్రయత్నం. ముగ్గురు మహిళల స్నేహాల్ని, ఒకరి సమస్య కోసం ముగ్గురూ కలిసి చేసిన స్వేచ్ఛా విహారాన్ని అందంగా, ఆలోచన రేకెత్తించేలా ఆవిష్కరిస్తుంది. దైనందిన జీవితాల నుంచి బయటికొచ్చి చేసిన ఆ ప్రయాణం వాళ్లకు ఏం నేర్పింది?వాళ్లలో ఎలాంటి మార్పుని తీసుకొచ్చింది? సమాజం ముందు ఎలాంటి ప్రశ్నల్ని లేవనెత్తిందన్నది ఇందులో కీలకం. లింగ సమానత్వం అంశాన్ని ఓ కొత్త కోణంలో ఆవిష్కరించిదీ చిత్రం. సమానత్వం అంశం ఎప్పుడు ప్రస్తావనకి వచ్చినా అవతలి వాళ్లవైపు వేళ్లు వెళుతుంటాయి. కానీ, ఈ సినిమా అందుకు భిన్నమైన విషయాల్నీ ప్రస్తావించింది. మనుషుల్లో మార్పుని, ఆ అవసరాన్ని సూచిస్తుంది. అయితే, చెబుతున్న కథ కొత్తదైనా... పాతదైనా తెరపై ఎంత ఆసక్తికరంగా సాగిందన్నదే కీలకం. సన్నివేశాలన్నీ ఒక విహారయాత్ర డాక్యుమెంటేషన్‌లా అనిపిస్తుంది తప్ప, కథ కథనాలు ఏమాత్రం ఆసక్తిని రేకెత్తించవు. ముగింపుతోపాటు– పతాక సన్నివేశాలు ఆకట్టు–కుంటాయి. సుబ్బు పాత్రలో ఒదిగిపోయింది అనుపమ పరమేశ్వరన్. ప్రతి సినిమాలోనూ తన కళ్లతోనే భావాలు పలికించే ఆమె ఈ సినిమాలో ఎక్కువభాగం సన్నివేశాల్లో పరదా కప్పుకొనే కనిపిస్తూ ఉంటుంది.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463